KANCHARLA
# మనసులో మాట
నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక
## కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | ఏలూరు
సోమవారం 18 మే 2026 పేజీలు : 16

# గోదావరి నదిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

- నది శుభ్రతకు శ్రీకారం చుట్టిన గోదావరి స్లిమ్మర్స్ క్లబ్ సభ్యులు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** పవిత్ర గోదావరి నదిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ సీజీసీ సభ్యుడు, గోదావరి స్విమ్మర్స్ క్లబ్ గౌరవాధ్యక్షుడు రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. ఆదివారం స్థానిక పుష్కరాల రేవు వద్ద గోదావరి నదిని శుభ్రపరిచే కార్యక్రమానికి స్విమ్మర్స్ క్లబ్ సభ్యులు శ్రీకారం చుట్టారు. పడవల సహాయంతో గోదావరి అడుగు భాగంలో ఉన్న చెత్త, నాచు, గడ్డిని తొలగించారు. నాలుగైదు గంటల పాటు సభ్యులు కష్టపడి గోదావరిలో పేరుకుపోయిన చెత్తను తొలగించి ఒడ్డున వేశారు. ఈ కార్యక్రమంలో రౌతు సూర్య ప్రకాశరావు పాల్గొని సభ్యులతో పాటు ఆయన కూడా శ్రమదానం చేశారు. అనంతరం రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ రాజమండ్రి పేరు చెబితే మొట్టమొదటిగా గుర్తుకు వచ్చేది పవిత్ర గోదావరి నది అని, అలాంటి నదిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఒకప్పుడు గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జిపై రైలు వెళ్తుంటే గలగల పారే గోదావరి శబ్దం వినడానికి ఎంతో హాయిగా ఉండేదని రౌతు అన్నారు. పవిత్ర గోదావరిలో - మిగతా వార్త 2లో



# అంతర్జాతీయ ఎయిడ్స్ కేండిల్ లైట్ మెమోరియల్ డే ర్యాలీ

మిగతా 2

# నేడు యథావిధిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూసంబంధ ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు నేడు (సోమవారం) యథావిధిగా జరుగుతాయని కలెక్టర్ కీర్తి చేకూరి - మిగతా వార్త 2లో



# యోగా సాధనతో కార్యకర్తల్లో సేవా స్ఫూర్తి పెంపు

**- తూర్పు గోదావరి జిల్లా ప్రశిక్షణ వర్గ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**

రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17: పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ - మిగతా వార్త 2లో

# నియమ నిష్టలతో పనిచేసే కార్యకర్తలే..

## దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు

**-పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్**



మిగతా 2

# గోదావరి నదిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది



- మొదటి పేజీ తరువాయి పాత బట్టలు, పూజలు చేసిన తర్వాత కొన్ని వస్తువులు వేసి నదిలో ఇబ్బందికర వాతావరణం కలుగజేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటికి, సాగునీటికి జీవనాధారమైన గోదావరి నదిని పరిరక్షించుకోవడానికి మేధావులు, మఠాధిపతులు, పండితులు తమ గళాన్ని విప్పగలిగితే ప్రజల్లో చైతన్యం వస్తుందనే అభిప్రాయాన్ని రౌతు వ్యక్తం చేశారు. ప్రతి ఏటా గోదావరి స్విమర్స్ క్లబ్ తరఫున గోదావరి నదిని శుభ్రం చేస్తుంటామని, క్లబ్లో ఉన్న సభ్యులందరూ ఇందులో పాల్గొని శ్రమిస్తారని అన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు రూ.450 కోట్లతో గోదావరిలో మురుగునీరు కలవకుండా డెడికేటెడ్ ఛానల్ నిర్మాణానికి ప్రతిపాదనలు జరిగాయన్నారు. వాటర్ వర్క్స్ లో నీటిని శుద్ధి చేసేందుకు ఉండే రా పాయింట్ ఎగువన డ్రెయినేజీ వ్యవస్థ ఉండడం, ఆ నీటిని తిరిగి శుద్ధి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడటం విచారకరమన్నారు. ఈ విషయాన్ని తాను ఎమ్మెల్యేగా ఉండగా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని..ఆయన ఈ సమస్యను పరిష్కరించడానికి అన్ని ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు. ఆయన మరణం వల్ల ఆ ప్రణాళిక అక్కడే ఆగిపోయిందన్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో అప్పటి మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు, ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఎంతో చొరవ చూపించి సమస్యను పూర్తిగా నిర్మూలించడానికి శాయశక్తులా కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్విమర్స్ క్లబ్ ప్రెసిడెంట్ గుబ్బల వెంకటరమణ, సెక్రటరీ పాలపర్తి దుర్గాప్రసాద్, జాయింట్ సెక్రటరీ చిట్టూరి ఆంజనేయ ప్రసాద్, దుబాయ్ శీను, రాజు, తాతారావు, ఆదినారాయణ, టైలర్ లక్ష్మణరావు, గ్లోబల్ కిషోర్ గోల్డ్ నాగు, ఆర్వీవీ కుమార్, వైఎస్ఆర్ శ్రీను, కుక్క తాతబ్బాయి, ఈగల ప్రసాద్, ఆంధ్ర రవి ప్రకాష్, వైవీ రంగనాయకులు, ఎల్లప్పనాయుడు, తోట మధు, కోట రమణ, పీటీ మాస్టర్ నాగేశ్వరరావు, నీమ్ చంద్ జైన్, బ్యాంకు రామారావు, బ్రహ్మ గిరీష్, ఎల్ ఐ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నియమ నిష్ఠలతో పనిచేసే కార్యకర్తలే..




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** సానుకూల ఆలోచనలు, నియమ నిష్టలతో పనిచేసే కార్యకర్తలే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బీజేపీ తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర ఆధ్వర్యంలో ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమం రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు గ్రామం జీఎస్ఎన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించారు. రెండవ రోజు ఆదివారం ప్ర శిక్షణలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొని కార్యకర్తలకు ప్ర శిక్షణ నిర్వహించారు. ఉదయం నిర్వహించిన సూర్య నమస్కారాలు, యోగా సాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా వ్యాయామాలు చేశారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని పీవీఎన్ మాధవ్ అన్నారు. సమాజ సేవలో ముందుండాలంటే కార్యకర్తలు ఆరోగ్యవంతమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే కార్యకర్తలు సుశిక్షితులైన సైనికులు మాదిరిగా పార్టీ పటిష్ఠతకు, సమాజ సేవకు పాటుపడగలరని అన్నారు. ప్ర శిక్షణ వర్గల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, సేవా భావనతో పాటు వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అంశాలను కార్యకర్తలకు చేరవేస్తాయని వివరించారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ యోగా భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. "స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్", "పార్టీ బూత్ స్థాయి నిర్వహణ", "ప్రాక్టికల్స్" అనే కాలాంశాలని బోధించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ బాధ్యతలలో ఉన్న రాష్ట్ర నాయకులు, సెల్స్ కన్వీనర్లు, డిపార్ట్మెంట్ ఇన్చార్జులు పెద్ద ఎత్తున క్రమశిక్షణతో పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ కేండిల్ లైట్ మెమోరియల్ డే ర్యాలీ



**కాకినాడ (మనసులో మాట) మే 17**

ప్రపంచ వ్యాప్తంగా ప్రతీ సంవత్సరము మే నెల 3వ ఆదివారం అంతర్జాతీయ ఎయిడ్స్ కేండిల్ లైట్ మెమోరియల్ డే2026 కార్యక్రమమును హెచ్.ఐ.వి.తో మరణించిన వారి జ్ఞాపకార్థము కొవ్వత్తులతో మౌనర్యాలీ నిర్వహించడం ఆనవాయితీ వస్తున్నాది. ఈ కార్యక్రమం హెచ్.ఐ.వి.తో చనిపోయిన వారికి సంఘీ భావము తెలుపుతూ హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారికి మానసిక ధైర్యాన్నిచ్చేందుకు జరుగుతోంది. రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాలు అనుసరించి ఆదివారం జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ, హెచ్.ఐ.వి.ఎయిడ్స్,. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ టి.బి. శాఖకార్యాలయము జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జె. నరసింహా నాయక్, డా.మేనేజర్, ఎ. బుజ్జిబాబు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్, జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ హెచ్.ఐ.వి.,ఎయిడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా డా. చలమయ్య మాట్లాడుతూ హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వారు హెచ్.ఐ.వి.తోనే కాకుండా వారిలోని రోగ నిరోధక శక్తి తాగే అవకాశ వ్యాధులు రావటం వలన ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయి అని తెలిపినారు కనుక మంచి పౌష్టికాహారం తీసుకుంటూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న వ్యాధిగ్రస్తులు ఎ.ఆర్.టి. మందులు క్రమము తప్పకుండా వాడటమే కాకుండా మానసిక ధైర్యాన్ని కలిగి ఉండాలని తద్వారా వారు వారియొక్క జీవిత ప్రమాణం పెరుగుతుందని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖకార్యాలయము లో భీమభాయి మహిళా మండలి వారితో హెచ్.ఐ.వి.తో జీవిస్తున్న 50 మందికి పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగినది. అలాగే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము నుండి ఈట్ స్ట్రీట్, తెలుగు తల్లి విగ్రహము సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ఈ కార్యాక్రమము నకు 300 మంది ఈ ర్యాలిలో పాల్గొన్నారు. ఈ కొవ్వత్తుల మౌనర్యాలీలో జిల్లాలోని అధికారులు, ఎ.ఆర్.టి. మెడికల్ ఆఫీసర్లు, సిబ్బంది, జిల్లా నెట్వర్క్ ఆఫ్ పాజిటివ్ పీపుల్, నర్సింగ్ విద్యార్థునులు, ఐ.సి.టి.సి అండ్ డి.ఎస్.ఆర్.సి., స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు (భీమభాయి మహిళా మండలి, కె.టి.సి. విధ్యా సంస్థ), టార్గట్ ఇంర్వేష్ న్ నుండి చేంజెస్ (ఎఫ్.ఎస్.డబ్ల్యు), ఉమా మనోవికాస కేంద్రము (మైగ్రేషన్), లింక్ వర్కర్స్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖా సిబ్బంది, టి.బి. సిబ్బంది, జిల్లా ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ హెచ్.ఐ.వి. ఎయిడ్స్ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.



## యోగా సాధనతో కార్యకర్తల్లో సేవా స్ఫూర్తి పెంపు

- మొదటి పేజీ తరువాయి మహా అభియాన్లో భాగంగా తూర్పు గోదావరి జిల్లాలో నిర్వహిస్తున్న ప్రశిక్షణ వర్గ్లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కార్యకర్తలతో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం నిర్వహించిన సూర్య నమస్కారాలు, యోగా సాధన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఉత్సాహంగా వ్యాయామాలు చేశారు. యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని పీవీఎన్ మాధవ్ అన్నారు. సమాజ సేవలో ముందుండాలంటే కార్యకర్తలు ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సానుకూల ఆలోచనలు, నియమ నిష్ఠలతో పనిచేసే కార్యకర్తలే దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ప్రశిక్షణ వర్గల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, సేవా భావనతో పాటు వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అంశాలను కార్యకర్తలకు చేరవేస్తున్నామని ఆయన వివరించారు. యోగా భారతీయ సంస్కృతికి ప్రతీకగా నిలుస్తోందని, ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## నేడు యథావిధిగా పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ నిర్వహణ



- మొదటి పేజీ తరువాయి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారన్నారు. కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. అలాగే డివిజన్ పరిధిలో డివిజన్ పరిపాలన అధికారి, మండల పరిధిలో తహసీల్దార్లు , ఇతర అధికారులు మున్సిపాలిటీ స్థాయిలలోనూ సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయాలలో వినతులు అందజేయవచ్చని కలెక్టర్ సూచించారు. ప్రజలు వెబ్సైట్ ఆన్ లైన్ ద్వారా కుడా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అదే విధంగా, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 95523 00009 నెంబరుకు ఫిర్యాదులను పంపవచ్చని, పౌర సేవలు పొందవచ్చునని తెలియజేశారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్ కూడా అందుబాటులో ఉందన్నారు.



# డ్రెయినేజీ పూడిక తొలగించండి

**ఏలూరు, నూజివీడు (మనసులో మాట) మే 17:** నూజివీడు పట్టణంలో గల అజరయ్యపేటలోని ఇందిరా కాలనీలో చెత్తాచెదారంతో డ్రెయినేజలు పూడుకుపోయి దుర్గంధం వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ సిబ్బందికి ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ డ్రెయినేజీలలో పూడిక తొలగించడం లేదని, రోడ్లను కూడా సక్రమంగా పరిశుభ్రం చేయడంలేదని వాపోయారు. డ్రెయినేజీల నుండి వ్యాప్తి చెందే దుర్గంధం కారణంగా అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో వినియోగించే నీటి వ్యర్థాలు డ్రెయినేజీ లలోకి వెళ్లకుండా పూడిక పేరుకు పోవడం వలన ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోతోందని తెలిపారు. వేసవి నేపథ్యంలో ఇళ్ల వద్దనే ఉంటూ ఆడుకునే చిన్నారులు డ్రెయినేజీ లలో ప్రమాదవశాత్తు పడతారనే భయాన్ని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రెయినేజీలలో పూడిక తొలగించి సమస్య పరిష్కరించాలని కోరారు.

### తోలిన మట్టికి డబ్బులు చాలలేదని

# కర్ర కత్తులతో దాడి

### - ఇద్దరికీ తీవ్ర గాయాలు



**నూజివీడు (మనసులో మాట) మే 17:** మెరువ కోసం తోలిన మట్టికి ఇచ్చిన డబ్బులు సరిపోలేదని ఇంకా డబ్బులు కావాలని ముగ్గురు కర్ర కత్తులతో దాడి చేసిన సంఘటన నూజివీడు మండలం పోతురెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనలో రైతులు మందపాటి సోమేశ్వరరావు (38) అతని బాబాయ్ రంగారావు (60)లు తీవ్ర గాయాల పాలయ్యారు. అంబులెన్సులో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. సోమేశ్వరరావు మాట్లాడుతూ దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. తమకు ప్రాణ రక్షణ లేదని, పోలీసులే తమకు రక్షణ కల్పించాలని బాధితుడు వేడుకుంటున్నాడు. గ్రామంలో ఇంతటి దారుణం జరుగుతుంటే పట్టించుకున్న నాథుడు కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు.

# అన్నా క్యాంటీన్ తో పేదలకు కడుపునిండా భోజనం

### - ఐదు రూపాయలకే భోజనం రుచికరం





**రంపచోడవరం (మనసులో మాట) మే 17..** పోలవరం జిల్లా రంపచోడవరం ముఖ్య కేంద్రం లో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ల ద్వారా ప్రభుత్వం ఎంతో మంది పేదలకు ఆకలి తీర్చుతోందని ఏజెన్సీ ప్రాంత ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మారు మూల గిరిజన గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం జిల్లా రంపచోడవరం హెడ్‌క్వార్టర్స్‌కు వచ్చే పేద, గిరిజన కుటుంబాలకు ఈ క్యాంటీన్లు ఎంతో ఊరటనిస్తున్నాయని అభిప్రాయం పడుతున్నారు.

రాజవొమ్మంగికి చెందిన లక్ష్మీ అనే మహిళ మాట్లాడుతూ బయట భోజనం చేయాలంటే ప్రస్తుతం ఎక్కువ ఖర్చుతో కూడుకున్నదన్నారు. కానీ అన్నా క్యాంటీన్‌లో కేవలం ఐదు రూపాయలకే శుభ్రంగా, రుచికరమైన భోజనం లభిస్తుందని తెలిపారు. ఇది పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆమె అభిప్రాయం వ్యక్తం చేసారు .పేదల ఆకలి తీర్చే ఒక మంచి కార్యక్రమం అన్నా క్యాంటీనులుగా ఆమె అభివర్ణించారు.రంపచోడవరం మండలానికి చెందిన శ్రీను మాట్లాడుతూ రోజువారీ పనుల నిమిత్తం రంపచోడవరం వచ్చే మా లాంటి వారికి అన్నా క్యాంటీన్లు కడుపునిండా భోజనం చేయడం కోసం చేసే ఖర్చుల ఆర్థిక భారం తగ్గిస్తున్నాయన్నారు. పేదల కోసం ఇలాంటి మంచి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకుఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలియ చేసారు.

### బండి సంజయ్ కుటుంబ నేరాలకు

# రేవంత్ రెడ్డి సర్కార్ కొమ్ము కాస్తుందా?!

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** ప్రస్తుత పాలనలో చట్టాలు సామాన్యులను వేధించటానికి, ఆమాత్యులకు 'బాంచన్..' అనటానికి మాత్రమే ఉపయోగపడుతున్నాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మేడా శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఫోక్సో చట్టం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ ను చూసి భయపడుతోందా అని ప్రశ్నించారు. పోలీసు విధులకు పెన్ను కదలటం లేదు ఎందుకో అన్నారు. ప్రజల దృష్టి మళ్ళించటానికే పోలీసులు కాలం చెల్లిన ఇంటి తనిఖీలు చేస్తున్నారని,



రేవంత్ రెడ్డి సర్కార్ బండి భగీరద్ ను అరెస్టు చేయటానికి ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పేరుకు మాత్రమే కాంగ్రెస్ ముఖ్యమంత్రి గా కొనసాగుతున్నారని, లో లోన మొత్తం చంద్రబాబుకు "జీ హుజూర్" అంటూ మోదీ కి భయపడుతూ సొంత లాభాలు పొందుతున్నారన్నారు. బండి సంజయ్ రాజీనామా చేస్తేనే బండి భగీరద్ అరెస్టు కాబడతారని, అప్పుడే చట్టాలపై ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కేసులో బండి సంజయ్ రాజకీయ ఒత్తిడికి తలొగ్గితే భవిష్యత్తులో పోలీసులు మూల్యం చెల్లించుకోక తప్పదని మేడా శ్రీనివాస్ హెచ్చరించారు.

# క్రమశిక్షణతో కూడిన క్రీడాకారులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో పతకాలు పొందుతారు

**అమలాపురం( మనసులోమాట) మే 17:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ జిల్లా యంత్రాంగం సమకూర్చిన క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకుని, క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొంది యువ క్రీడాకారులు భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర జాతీయ స్థాయి లో పతకాలు సాధించి కోనసీమ జిల్లాకు మంచి పేరు తీసుకురావా లని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ యువ క్రీడాకారులకు పిలుపు నిచ్చారు. ఆదివారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడి యం నందు శాప్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపు- 2026 లో భాగంగా 8 నుండి 16 సంవత్సరాలు వయసు కలిగిన యువ క్రీడాకారు లకు క్రీడా సామ గ్రిని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ జిల్లా వ్యాప్తశీగా విజ యవంతంగా నడుస్తున్న 60 వేసవి శిక్షణ శిబిరాలకుగాను ఈ మెటీరియల్ ను అందజేశామన్నారు. జిల్లాలోని 8 నుండి 16 సంవత్సరాల వయసు కలిగిన యువ క్రీడాకారు ల్లోని నైపుణ్యాలను ప్రతిభ ను వెలికితీసేందుకు ఈ వేసవి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదప డతాయన్నారు. జిల్లాలో మొత్తం 60 క్యాంపులను ఏర్పాటు చేశామని, వీటికి కావాల్సిన క్రీడా సామగ్రిలో కొంత భాగాన్ని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సమకూ ర్చగా, మిగిలిన భాగాన్ని జిల్లా కలెక్టర్ నిధులుద్వారా ప్రత్యేకంగా సేకరించి క్రీడాకారులకు ఇబ్బంది లేకుండా ఉచితం గా అందిస్తున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో క్రీడా కారులకు మెరుగైన శిక్షణ, శారీరక దారుఢ్యం మెరుగు పరుచుకోవాలన్నారు. స్పోర్ట్స్ అథారిటీ జిల్లా కలెక్టర్ సంయుక్తంగా శాప్ కొంత స్పోర్ట్స్ మెటీరియల్ సమకూర్చి, బాస్కెట్ బాల్,




స్కేటింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, ఫుట్‌బాల్ క్రీడలకు సంబంధించిన నాణ్య మైన క్రీడా సామాగ్రి ని అందజే యడం జరిగిందన్నారు. ప్రాథమిక శిక్షణ ద్వారా పిల్లలలో స్పోర్ట్స్‌పై ఆసక్తి పెంపొందించడం, శారీరక అభివృద్ధి, స్థానిక ప్రతిభల ను గుర్తించి రాష్ట్ర స్థాయికి తీసుకురావడం జరుగు తుందన్నారు. క్రీడాకారుల లోని ప్రతిభను వెలికి తీసే దిశగా ఈ సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు . మెటీరియల్ ద్వారా స్థానిక స్థాయిలో క్రీడా అభివృద్ధికి తోడ్పడు తామని జిల్లా వ్యాప్తంగా నిర్వహి స్తున్న సమ్మర్ క్యాంపులు. సంయుక్త భాగస్వామ్యంతో శాప్ కోనసీమ జిల్లా యంత్రాంగం సమన్వ యంతో నిర్వహి స్తున్నట్లు వెల్లడించారు. ఈ పంపిణీ కార్య క్రమంలో జిల్లా క్రీడా ప్రాధి కార సంస్థ అధికారి రుద్ర, కె ఈశ్వర రావు, మహి ళా కార్యదర్శి రమాదేవి సీనియర్ వ్యా యామ సంచాలకులు ఫణీంద్ర వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులుపెద్ద సంఖ్యలో బాలబాలికలు, యువ క్రీడాకారులు పాల్గొన్నారు.



## విదేశీ ప్రయాణం ముగించుకుని వచ్చిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

**- శుభాకాంక్షలు తెలియజేసిన కార్యకర్తలు, నాయకులు...**

**జంగారెడ్డిగూడెం (మనసులో మాట), మే 17:** చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ విదేశీ పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని స్వదేశానికి చేరుకున్నారు. ఆదివారం చింతలపూడిలోని ఆయన క్యాంప్ కార్యాలయానికి రాగానే పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువెత్తాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి ఎమ్మెల్యే రోషన్ కుమార్ కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతీ ఒక్కరినీ అభిమానంగా పలకరిస్తూ, వారి సమస్యలు విన్నారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నిటిని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సత్వరమే పరిష్కరించమన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- పెద్దాపురం డిఎస్పి తిలక్**





పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 17: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దాపురం డిఎస్పి తిలక్ కోరారు. పెద్దాపురంలో ఆదివారం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, హెల్మెట్ ఆవశ్యకత, సైబర్ నేరాలు, చోరీలపై ప్రజలకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు డిఎస్పి తిలకి తెలిపారు. ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ప్రాణ రక్షణ కల్పిస్తుందన్నారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ప్రతినిత్యం జరిగే ప్రమాదాల్లో హెల్మెట్ లేకపోవడం వల్లే ప్రమాద తీవ్రత పెరుగుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వాహనంపై ఉండే ఇతరులు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాథ్, సామర్లకోట పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్లు కృష్ణ భగవాన్, వై ఆర్ కె శ్రీనివాసరావు, క్రైమ్ సీఐ అంకబాబు, పెద్దాపురం ఎస్ఐ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై, వ్యవసాయ శాఖ వైఫల్యంతో రైతులకు తిప్పలు





**పెదపూడి, (మనసులో మాట) మే 15;** సివిల్ సప్లై అధికారులు, వ్యవసాయ శాఖ అధికారుల వైఫల్యంతో పెదపూడి మండలంలో రైతులకు తిప్పలు తప్పని పరిస్థితి నెలకొంది. బాధ్యత మాది కాదంటే మాది కాదంటూ వ్యవహరించడం ఆయా శాఖల అధికారుల చిత్తశుద్ధికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒక్కొక్క ఎకరా నుండి 48 బస్తాల వంతున ఆయా గ్రామాల్లో రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంది. బ్యాంకు గ్యారంటీ తో ఉన్న రైస్ మిల్లులకు రైతు సేవ కేంద్రం ద్వారా ధాన్యం సరఫరా నిర్వహించాలి. విలేజ్ అగ్రికల్చర్ అధికారి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సిఫార్సులతో సివిల్ సప్లై శాఖ ధాన్యంపునుగోలుకు టార్గెట్ నిర్వహిస్తుంది. సివిల్ సప్లై ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోలు చేపట్టినట్లు అధికారులు వివరిస్తున్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించిన నాటి నుండి పెదపూడి మండలంలో ధాన్యం కొనుగోలు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సత్య ప్రసాద్ తెలిపారు. మండలంలో కొన్ని గ్రామాల్లో ధాన్యం లేకున్నప్పటికీ రైతు సేవ కేంద్రం ద్వారా కొనుగోలు ప్రక్రియ సాగుతోంది. కానీ కొన్ని గ్రామాల్లో దాన్యం పుష్కలంగా ఉండగా, టార్గెట్లు, బ్యాంకు గ్యారంటీ ఇలా సాకు కు ధాన్యం కొనుగోలు చేపట్టకపోవడంతో రైతులకు ఇబ్బందులకు గురవుతున్నారు. అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృషి ఫలితంగా ఇతర జిల్లాల్లో కూడా రైతులు నేరుగా ధాన్యం అమ్ముకునే అవకాశాన్ని కల్పించారు. కానీ పెదపూడి మండలంలో మాత్రం క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడంతో ఇబ్బందులు తప్పడం లేదని రైతులు వాపోతున్నారు. బ్యాంకు గ్యారంటీలు, టార్గెట్లు బాధ్యత మాది కాదంటూ చెప్పే వ్యవసాయ అధికారులకు మాత్రం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతి రైతు నుండి ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉండగా, ఆ బాధ్యత మాత్రం పట్టకపోవడం విశేషం. ధాన్యం మిల్లర్లు తరుపున క్షేత్రస్థాయిలో చక్రం తిప్పే దళారులకు మాత్రం ఎక్కడ కావాలంటే అక్కడే పనులు జరగటం ప్రత్యేక మారింది. దళారులకు ఉన్న ప్రాధాన్యత రైతులకు లేదా అంటూ... రైతుల ప్రశ్నకు మాత్రం వ్యవసాయ శాఖ నుండి బదులు లభించదు. దళారులు లేని నిజమైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న చంద్రబాబు ప్రభుత్వ లక్ష్యానికి క్షేత్రస్థాయిలో తూట్లు పడుతున్నాయి. ఇప్పటికైనా ధాన్యం నిలబలుకున్న గ్రామాలకు కొనుగోలులో ప్రాధాన్యత కల్పించాలని రైతుల కోరుతున్నారు

## మద్ది ఆంజనేయ స్వామి ధర్మ కర్త మండలి సభ్యుడుగా నడిపల్లి విద్యాధరరావు

**- ఎంఎల్ఏ రోషన్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన నడిపల్లి - మద్ది ఆంజనేయ స్వామి సేవలో తరిస్తా,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా**





**చింతలపూడి( మనసులో మాట ) మే 17:** రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన మద్ది ఆంజనేయ స్వామి ఆలయ ధర్మ కర్త మండలి సభ్యుడుగా చింతలపూడి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి నడిపల్లి.విద్యాధరరావు ను కూటమి ప్రభుత్వం నియమించింది. మద్ది ఆలయ ధర్మ కర్త మండలి సభ్యుడుగా నియామక ఆదేశాలను దేవాదాయ శాఖ కమిషనర్ నుండి విద్యాధర రావు అందుకున్నారు.ఈ సందర్భంగా నడిపల్లి విద్యాధరరావు తనను ప్రముఖ ఆలయ ధర్మ కర్త మండలి సభ్యుడుగా నియమించినందుకు ముఖ్యమంత్రి గౌ. చంద్రబాబు కు,దేవాదాయ శాఖ మంత్రి గౌ. ఆనం రామనారాయణ రెడ్డి తనపై నమ్మకం ఉంచి సిఫార్సు చేసిన చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అమెరికా పర్యటన ముగించుకొని వచ్చిన ఎం ఎల్ ఎ రోషన్ కుమార్ ను విద్యాధర రావు ,ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాద పూర్వకంగా కలిశారు . మద్ది ఆంజనేయ స్వామి సన్నిధిలో సేవలు అందిస్తానను అని,ఆలయ అభివృద్ధి లో,భక్తులకు అందించే సేవల్లో ఐకమత్యంగా పని చేస్తాను అని విద్యాధ్రరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు చిట్లూరి. ధర్మరాజు,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏలూరు పూర్వ విద్యార్థుల కలయిక




**ఏలూరు, మే, 17(మనసులో మాట)..** ఏలూరు లోని సర్.సి.ఆర్.రెడ్డి పి.జి. కళాశాలలో 2010-12 విద్యాసంవత్సరంలో ఎం.బి.ఏ. పూర్తి చేసిన పూర్వపు విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల సి.ఈ.ఓ. డా. కాజా కిషన్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు ఒకే వేధికపై కలవటం అనేది చాలా మంచి పరిణామం అని ఇది విద్యార్థులు, కళాశాల అద్యాపకులకు మధ్య ఉన్న చక్కటి అనుబందానికి గుర్తు అని ఈ సత్సంబందాల వల్ల కళాశాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది అని ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువు పూర్తి అయిన తరువాత ఉద్యోగనిమిత్తం దేశ విదేశాలలో ఉన్నవారిని కలవాలని అంటే చాల కష్ట సాధ్యం అని అయితే ఇందుకు సామాజిక మాధ్యమాల ద్వారా స్నేహితులు కలుసుకోవడానికి అలాగే వాటి ద్వారా కష్ట సుఖాలను పంచుకోవడానికి ఎక్కువ దోహద పడుతుందన్నారు. వీటిద్వారా మీరందరూ ఒకే వేధికపై అత్మీయ సమ్మేళనంగా కలవడం ద్వారా ప్రస్తుతం చదువుచున్న విద్యార్థులకు మీద్వారా శిక్షణా, ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాయని అందుకు మీరందరు కళాశాల అభివృద్ధిలో భాగస్వామ్యులు కావలని కోరారు. ఈ సందర్భంగా పిజి కళాశాల డైరెక్టర్ డా. వి ఆర్ ఎస్ బాబు యలమర్తి మాట్లాడుతూ పద్నాలుగు సంవత్సరముల తరువాత మీరందరిని ఒకేవేధిక పై చూడటం ఒక అద్యాపకునిగా చాలా ఆనందంగా ఉందని, ఈ విద్యాలయం మీ సొంత ఇంటి లాంటిదని ఇలాగే మీరందరు ఎప్పుడైనా సరే కళాశాలకు రావచ్చునని అహ్వానించారు. త్వరలో ఇలాంటి పూర్వవిద్యార్థుల మెగా కలయిక నిర్వహించాలని ప్రణాళిక రూపొందిస్తున్నామని అందుకు పిజి కళాశాల లో చదివిన అందరు పూర్వపు విద్యార్థులను అహ్వానిస్తామని తెలియచేశారు. ఈ సందర్బంగా విద్యార్థినీ విద్యార్థులు వారి అనుభవాలని పంచుకొని సందడి చేశారు.ఈ సందర్బంగా పూర్వపు విద్యార్థులు తమ అద్యాపకులను మరియు సి.ఈ.ఓ.ను ఘనంగా సన్మానించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చేరికల పేరుతో వివాదం

**- టీసీలు లేకుండానే ప్రభుత్వ పాఠశాలలో చేర్చుకుంటున్న ఉపాధ్యాయులు - విద్యార్థుల డేటా మార్పిడి**

**- ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల్లో ఆందోళన - కార్పొరేట్ పాఠశాలల విద్యార్థుల వైపు చూడని ప్రభుత్వం ఉపాధ్యాయులు గ్రామీణ ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు చేర్చుకుంటున్న వైనం**




**కాజులూరు (మనసులో మాట) మే 17..** మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. టీసీలు (ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లు) అవసరం లేదంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులపై మానసిక ఒత్తిడి తెస్తున్నారని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఆరోపిస్తున్నాయి.

అదేవిధంగా, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాల ప్రమేయం లేకుండానే ఆన్లైన్ వ్యవస్థలో ఉన్న విద్యార్థుల డేటాను తొలగించడం, ఇతర పాఠశాలలకు మార్పిడి చేయడం జరుగుతోందని విద్యాశాఖ అధికారులపై తీవ్ర ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మండలంలోని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ప్రస్తుతం అనేక ప్రైవేటు పాఠశాలల్లో గత విద్యా సంవత్సరానికి సంబంధించిన ఫీజులు పెండింగ్‌లో ఉండటంతో యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉపాధ్యాయుల జీతాలు చెల్లించేందుకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో విద్యార్థులను టీసీలు లేకుండానే ప్రభుత్వ పాఠశాలలకు మళ్లించడం వల్ల ప్రైవేటు విద్యాసంస్థలు తీవ్రంగా నష్టపోతున్నాయని పేర్కొంటున్నారు.

2022లో విద్యాశాఖ కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, ఒక విద్యార్థి పాఠశాల మార్పిడి సమయంలో సంబంధిత పాఠశాల యాజమాన్యానికి సమాచారం ఇవ్వడంతో పాటు, టీసీ ప్రక్రియను పాటించాల్సి ఉంటుందని యాజమాన్యాలు గుర్తు చేస్తున్నాయి. ఆ నిబంధనలను పక్కనపెట్టి ఏకపక్షంగా విద్యార్థుల డేటాను తొలగించడం చట్ట విరుద్ధమని వారు అంటున్నారు.

ఇక ప్రభుత్వం అందించే ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాలను నేరుగా పాఠశాలల ఖాతాల్లో జమ చేయాలని యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. లేకపోతే ప్రైవేటు పాఠశాలల నిర్వహణ కష్టసాధ్యమవుతుందని చెబుతున్నారు.

మండలంలో 13 ప్రైవేటు పాఠశాలల భవిష్యత్తు ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారిందని, గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సేవలు అందిస్తున్న చిన్న పాఠశాలలను లక్ష్యంగా చేసుకోవడం తగదని విద్యాసంస్థల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. కార్పొరేట్ పాఠశాలలను పక్కనబెట్టి గ్రామస్థాయి పాఠశాలలపైనే ఒత్తిడి పెంచడం అన్యాయమని వారు ఆరోపిస్తున్నారు.

ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, విద్యాశాఖ అధికారులు పారదర్శక విధానాన్ని అమలు చేయాలని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు కోరుతున్నాయి. సమస్య పరిష్కారం కాని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టే అవకాశముందని సంకేతాలు ఇస్తున్నాయి. దీనిపై ప్రజా ప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారులు పునరా ఆలోచించాలని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు కోరుతున్నాయి.

# పెట్రో ధరలు పెంపు పట్ల సిపిఎం ఆందోళన




**పెద్దాపురం (మనసులో మాట) ఏప్రిల్ 17;** పెట్రో ధరల పెంపు పట్ల పెద్దాపురంలో సిపిఎం ఆధ్వర్యంలో నేతలు కార్యకర్తలు ఆదివారం ఆందోళన నిర్వహించారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపు కారణంగా సామాన్య ప్రజల పరిస్థితి అత్యంత ధ్రుపరంగా మారిందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నీలపాల సూరిబాబు అన్నారు. యుద్ధం సాకుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలు నెట్టి విరిగేలా పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచడం జరిగిందన్నారు. కార్పొరేట్ వర్గాలకు వరాలు కురిపిస్తూ సామాన్య ప్రజలపై మాత్రం భారాన్ని మోపడం దారుడు మన్నారు. కృష్ణ గోదావరి బేసిన్ లో లభిస్తున్న గ్యాస్ను గుజరాత్ కు తరలించటం, స్థానిక ప్రజలకు మాత్రం ధరలబారం మోపటం తగదన్నారు. పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి క్రాంతి కుమార్, నేతలు సిరిపురం శ్రీనివాస్, గడిగట్ల సత్తిబాబు, గూనూరి రమణ, వడ్డీ సత్యనారాయణ, కూనిరెడ్డి అప్పన్న, రొంగల వీర్రాజు, మహాపాతిన రాంబాబు, కూనిరెడ్డి అరుణ, చల్లా విశ్వనాథం, రామారావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# బూరుగుపూడిలో టీడీపీ కార్యకర్త కుటుంబానికి 5 లక్షల బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నెహ్రూ



**కిర్లంపూడి (మనసులో మాట) మే 17..** టీడీపీ సభ్యత్వ బీమా పథకం కింద బూరుగుపూడికి చెందిన కార్యకర్త ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబానికి వేణు చాముండేశ్వరి కి 5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో ఆదివారం సీనియర్ టిడిపి నాయకుడు కుంచే తాతాజీ, మాజీ ఎంపిటిసి పాఠం శెట్టి రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుడు వేణుం చాముండేశ్వరికి రూ.5 లక్షల చెక్కును జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు , టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ అందజేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం సమన్వయంతో ఈ సహాయం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, "టీడీపీకి కార్యకర్తే ప్రాణం. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. సభ్యత్వ బీమా పథకం ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తోంది. ఇది డబ్బు మాత్రమే కాదు, టీడీపీ కుటుంబ బంధానికి నిదర్శనం" అన్నారు. ఈకార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, తూము కుమార్, గుడాల రాంబాబు, పాఠం శెట్టి విశ్వనాథం, పాఠం శెట్టి మీసాల నాగేశ్వరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలుకుల చిన్నోడు, ఫిషరీస్ చైర్మన్ మురా సత్తిబాబు, కుంచే శ్రీనివాస్, పాఠం శెట్టి కొండరాజులు, సోము పుచ్చయ్య, మంచం బాబ్జి, పాఠం శెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి – కమిషనర్

**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 17;** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సామర్లకోట మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య కోరారు. ఆదివారం సామర్లకోట పుత్తూరు మార్కెట్ వద్ద స్వచ్ఛ సంకల్ప కార్యక్రమాన్ని నిర్వహించారు. పుత్తూరు మార్కెట్ వర్తక సంఘం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్ల ప్రమాదాన్ని వివరిస్తూ చేతి సంచలను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కమిషనర్ శ్రీవిద్య కోరారు. ప్లాస్టిక్ కవర్లు వినియోగించడం వల్ల క్యాన్సర్ వంటి ప్రమాద పరిస్థితులు ఏర్పడుతున్నాయి అన్నారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే చర్యలు తప్పవని కూడా కమిషనర్ హెచ్చరించారు. స్థానిక నేతలు వర్తకు సంఘ సభ్యులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ యువకునికి అండగా పొట్టి శ్రీరాములు యూత్



**సామర్లకోట (మనసులో మాట) ఏప్రిల్ 17;** సామర్లకోటలో క్రికెట్ ఆడుతూ విద్యుత్ ప్రమాదానికి గురైన ఒక బాలుడి వైద్య సేవల కోసం స్థానిక మఠం సెంటర్ పూర్తి శ్రీరాములు యూత్ కన్వీనర్ వల్లూరి గాంధీ ఆధ్వర్యంలో 51వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం కూటమి నేతల ఆధ్వర్యంలో అందించారు. ప్రార్థించే చేతుల కన్నా సహాయ పడే చేతలై మిన్న అంటూ యువకుడి వైద్య సేవల కోసం పొట్టి శ్రీరాములు యూత్ కృషి చేయడం అభినందనీయమని సామర్లకోట తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ అన్నారు. కూటమి కన్వీనర్ అడబాల కుమార స్వామి, బలుసు వాసు తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ బాల్ కారణంగా చిన్నారి యువకుడు విద్యుత్ ప్రమాదానికి గురి కావడం జరిగింది. బాధిత కుటుంబానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీకాంత్ కోరారు.

## వాడపల్లి వెంకన్న ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి రూ1 లక్ష విరాళం



**కొత్తపేట (మనసులో మాట) మే 17..** ఏడు వారాల వెంకన్నగా పేరుపొందున వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే అన్నదాన పథకానికి అనకాపల్లి జిల్లా డి ఎర్రవరం మండలం నాతవరం చెందిన అద్వైధి చౌదరి, చెన్నూపాటి కార్తీక, కుటుంబ సభ్యులు రూ, 1 లక్ష116 విరాళాన్ని చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు లకు అందజేశారు. దాతలకు ప్రత్యేక దర్శనం చేయించి వేదఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు స్వామి చిత్రపటాన్ని అందజేశారు.



## మెరక వీధి ప్రాంతంలో కలుషిత మంచినీరు సరఫరా

**చింతలపూడి( మనసులో మాట) మే 17:** చింతలపూడి నగర పంచాయతీ పరిధిలో మెదకవిధికి నగర పంచాయతీ ద్వారా సరఫరగుతున్న సురక్షిత మంచినీటి త్రాగునీరు కలుషిత మంచినీరుగా మారి, గత ఏడు రోజుల నుండి బురదతో కూడిన త్రాగునీరు మెరక వీధి ప్రాంత సరఫరా అగుతుందని సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఎస్.సూర్య కుమార్, కె. అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నీరు త్రాగుట వలన మెరకు వీధి ప్రాంతంలోని ప్రజలు అనేక రోగాలు బారిన పడటమే కాకుండా, అనేక వైరల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తక్షణమే చింతలపూడి నగర పంచాయతీ అధికారులు సరఫరా అవుతున్న కలుషిత నీరును పైప్ లైన్ లో ఎక్కడ కలుషితం అవుతుందో గుర్తించి, వెంటనే తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ ప్రాంత ప్రజలు అనేక వ్యాధులతో ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని ఆవేదన చెందారు. పైపులైన్లు డ్రైనేజీలు వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వలన ఈ కలుషితమైన నీరు మంచినీరుతో కలిసి వస్తుందని, ఎక్కడ పైపులు లీక్ అవుతున్నాయో తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని చింతలపూడి మండల సిఐటియు నాయకులు నత్తా. వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## నవ వధువు ఆత్మహత్య



**కిర్లంపూడి (మనసులో మాట) మే 17..** కాళ్ళ పారాణి ఆరకముందే నవవధువు ఆత్మహత్య చేసుకున్న ఘటన కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గోనేడ గ్రామంలో చోటుచేసు కుంది. గోనేడ గ్రామానికి చెందిన సత్యం శెట్టి వెంకటలక్ష్మికి పెద్దాపురం మండలం మర్లావ గ్రామానికి చెందిన గాది కోటేశ్వరరావుతో ఏప్రిల్ 25 తేదీన వివాహం జరిగింది. వివాహం జరిగి కనీసం నెల కూడా కాకుండానే భర్త వెంకటలక్ష్మి ని వేధింపులు పెట్టడంతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకున్న కిర్లంపూడి ఎస్సై సతీష్ పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



### పుష్కర తాళ్లూరు లిఫ్ట్ 32 వేల ఎకరాల బాధిత రైతులకు మూడవ పంట సంవత్సరానికి

# ఎకరానికి 90 వేలు నష్ట పరిహారం ఇవ్వాల్సిందే

**- జగ్గంపేట ఎన్ హెచ్ 16 బై పాస్ రోడ్ నిర్మాణం పట్టణ విస్తృతికి,రక్షణకు,అభివృద్ధికి ఉపయోగ పడుతుంది**

**- ఏలేరు ఆధునీకరణకు 2000 కోట్ల రూపాయలు ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలి**

**- జగ్గంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివగణేష్**



**జగ్గంపేట (మనసులో మాట) మే 17..** ఈనెల 18 19 తేదీల్లో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన దృష్ట్యా స్థానిక జగ్గంపేట టౌన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జి మరోతి శివగణేష్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి నారా లోకేష్ జగ్గంపేట పర్యటన ఒక మ్యాజిక్ షో గాను, ఫ్యాషన్ షో గాను లేదా బలనిరూపణ కార్యక్రమం గాను కాకుండా నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన పలు సమస్యలపై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించవలసిన అవసరం ఉందని నారా లోకేష్ ముందు పలు వేర్వేరు డిమాండ్స్ ఉంచారు

1. పుష్కర తాళ్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ 32000 ఎకరాల బాధిత రైతులకు క్రాప్ హాలిడే కు సంబంధించి ఎకరాకు 30000 చొప్పున మూడు సంవత్సరాలకు ఎకరానికి 90000 నష్టపరిహారం ప్రభుత్వం మంజూరు చేయాలని శివ గణేష్ డిమాండ్ చేశారు.

2.ఎన్ హెచ్ 16 బైపాస్ రోడ్డు నిర్మాణం కు స్థానిక ఎమ్మెల్యే ,రాష్ట్ర ప్రభుత్వం అడ్డుపడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

3.ఏలేరు ఆధునీకరణ కు 2000 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని తద్వారా వ్యవసాయంతో పాటు ఒక టూరిజం లోనే పదివేల మందికి జీవనోపాధి కలిగించవచ్చని శివ గణేష్ అన్నారు.

4. అన్యాక్రాంతమైన నూతన ప్రభుత్వ ఆసుపత్రి కి సంబంధించిన 100 కోట్ల విలువ చేసే ఎనిమిది ఎకరాల భూమి తిరిగి వెనక్కి తీసుకునేలా చర్యలు తీసుకోవాలి, 200 పడకల ఆసుపత్రి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి, జగ్గంపేట మరియు కాండ్రేగుల గ్రామాల్లో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ మంజూరుకు చర్యలు తీసుకోవాలి, హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ ప్రతి గ్రామంలోనూ నిర్మాణం జరిగేదానికి చర్యలు తీసుకుని ఫార్మసిస్ట్ నియామకాలు జరిపి గ్రామీణ ఆరోగ్యాన్ని పరీక్షించవలసి ఉంది.

5. నియోజకవర్గంలోని గోకవరం మండలం గోకవరం పట్టణంలో పోలవరం ముంపు బాధిత ఆర్ అండ్ ఆర్ కాలనీ వాసులకు స్మశానానికి స్థలం కేటాయించవలసిన అవసరం ఉంది అదే విధంగా నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కమ్యూనిటీలకు స్మశానవాటికలు మరియు మౌలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉంది.

6. జగ్గంపేట నియోజకవర్గం లో మెజారిటీ గ్రామాల్లో మంచినీరు వాడుక నీరు లోటు విస్తారంగా ఉంది అదేవిధంగా రోడ్లు డ్రైన్లు నిర్మాణం చేయవలసిన అవసరం వీధిలైట్లు ఏర్పాటు అవసరముంది

7. జగ్గంపేట నియోజకవర్గం లో అస్సాగో పరిశ్రమ వల్ల ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. రాజ్యలక్ష్మి మెరైన్ వల్ల ఏలేరు రిజర్వాయర్ కలుషితమవుతుంది. దేవి ఫిషరీస్ పరిశ్రమల వల్ల ఏలేరు ఆయకట్టు భూములు నిర్జీవం అవుతున్నాయి. కలుషిత జలాలతో పంట కాలువలు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. భూగర్భ జలాలలో పూర్తిగా కలిసిపోతున్నాయి.

8. జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం యల్లమిల్లి గ్రామ పరిధిలో జెట్టి గ్రానైట్స్ క్వారీ నిర్వహణ వల్ల హై ఫ్రీక్వెన్సీ బ్లాస్టింగ్ వల్ల 10 కిలోమీటర్ల రేడియస్ లో సుమారు 30000 ఎకరాల్లో గ్రౌండ్ బోర్ వెల్స్ కొలాప్స్ అయ్యి రైతులు గగ్గోలు పెడుతున్నారు

9. జగ్గంపేట నియోజకవర్గం లోని ప్రైవేట్ పాఠశాలలో జూనియర్ కాలేజీలు డిగ్రీ కాలేజీలు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు మంజూరు చేసి, ఫైర్ సేఫ్టీ ప్లేగ్రౌండ్ తదితర అంశాలను బేఖాతరు చేస్తున్నారు. 2009 విద్యా హక్కు చట్టాన్ని 25% డిజేబుల్ మరియు ఫోర్ విద్యార్థులకు కేటాయించవలసిన సీట్లను కేటాయించకుండా చట్టాన్ని అతిక్రమిస్తున్నారు

10. విటమిన్ గుళికలు కలిపి బలవర్ధకమైన ఆహారం పొందే దానికి ప్రభుత్వం సప్లై చేస్తున్న అత్యుత్తమమైన రైస్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఉందని, పిడిఎస్ రైస్ కొనుగోలుదారులు, వాటిని కొనుగోలు మరియు అమ్మకం చేసే రైస్ మిల్లర్స్, వారితో భాగస్వాములు అవుతున్న ప్రజాప్రతినిధులపై చర్య తీసుకోవలసిన అవసరం ఉందని ముఖ్యమంత్రి తనయుడు ,షాడో ముఖ్యమంత్రి, మానవ వనరులతో కలిపి పలు శాఖల ఏక మంత్రి నారా లోకేష్ జగ్గంపేట నియోజకవర్గం పలు సమస్యలపై స్పందించి న్యాయం చేయగలరని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా అభ్యర్థిస్తున్నామని శివ గణేష్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం బ్లాక్ టు కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లం బాపిరాజు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొండా శ్రీను, కాకినాడ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షుడు నకిరెడ్డి విష్ణు చక్ర రావు, కాకినాడ జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జోడ చైతన్యకుమార్, గోకవరం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాసారపు అప్పారావు పాల్గొన్నారు.

# పల్ల వెంకన్న నర్సరీలో జస్టిస్ సునీల్ శుక్రే సందడి..

**- పర్యావరణ పరిరక్షణలో రైతుల కృషిని ప్రశంసించిన మాజీ ప్రధాన న్యాయమూర్తి..**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** దేశ వ్యాప్తంగా విశేష ఖ్యాతి పొందిన కడియం పల్ల వెంకన్న నర్సరీ ఆదివారం విశిష్ట అతిథి రాకతో కళకళలాడింది. ముంబై హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, ప్రస్తుత మహారాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జస్టిస్ సునీల్ శుక్రే కుటుంబ సమేతంగా నర్సరీని సందర్శించి అక్కడి వైవిధ్యభరితమైన మొక్కల సంపదను ఆసక్తిగా పరిశీలించారు. ఆదివారం నర్సరీ ప్రాంగణానికి చేరుకున్న జస్టిస్ శుక్రే కు యువ రైతులు పల్ల వెంకటేష్, వినయ్‌లు అరుదైన బోన్సాయ్ మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ ఆతిథ్యంతో ఆహ్వానించిన నిర్వాహకులు నర్సరీలోని విభిన్న విభాగాలను ఆయనకు పరిచయం చేశారు. అలంకార మొక్కలు, అరుదైన స్వదేశీవిదేశీ వృక్షజాతులు, పండ్ల మొక్కలు, ఔషధ వనరులు సహా వేలాది రకాల మొక్కలను పరిశీలించిన జస్టిస్ శుక్రే వాటి నాణ్యతపై ప్రశంసలు కురిపించారు. ఆధునిక నీటిపారుదల విధానాలు, గ్రీన్ హౌస్ నిర్వహణ, ఎగుమతుల కోసం ప్రత్యేకంగా మొక్కల పెంపకం వంటి అంశాలపై ఆసక్తిగా వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువత వ్యవసాయంలో సాంకేతికతను వినియోగించి సుస్థిర ఆదాయం సాధించడం దేశానికి ఆదర్శం. ప్రకృతి పరిరక్షణలో నర్సరీల పాత్ర అత్యంత కీలకం అన్నారు. పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతున్న ఇలాంటి సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నర్సరీ చైర్మన్ పల్ల సత్యనారాయణమూర్తి (సత్తిబాబు) సంస్థ స్థాపన నుంచి అభివృద్ధి ప్రయాణం వరకు జరిగిన ప్రగతిని వివరించారు. పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. సందర్శన అనంతరం జస్టిస్ శుక్రే నర్సరీ నిర్వాహకులతో ఆత్మీయంగా ముచ్చటించి వారి సేవలను ప్రత్యేకంగా అభినందించారు.



## పీఎం మోడీ సీఎం చంద్రబాబు పిలుపు మేరకు సైకిల్ పై డ్యూటీకి వెళ్తున్న జగ్గంపేట ఎస్.ఐ

**జగ్గంపేట (మనసులో మాట) మే 17..** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పెట్రోల్, డీజిల్ వినియోగం తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పోలీసులు సైకిల్‌పై డ్యూటీకి వెళ్తున్నారు.దీనిలో భాగంగా కాకినాడ జిల్లా జగ్గంపేట ఎస్సై టి. రఘునాథరావు సైకిల్ పై తన నివాసం నుంచి స్టేషన్ కు హాజరయ్యారు.అదేవిధంగా మంత్రి లోకేష్ పర్యటన నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణ పై సైకిల్ పై సిబ్బందితో కలిసి పరివేక్షించారు.స్టేషన్ కు దగ్గరలో ఉన్న ప్రాంతాలలో సైకిల్ పైనే వెళ్లడం జరుగుతుందన్నారు.అత్యవసరమైన సమయంలో జీప్ పై విధులు నిర్వహించడం జరుగుతుందని ఎస్ఐ రఘునాథరావు తెలిపారు.పెట్రోల్ వినియోగాన్ని తగ్గించే దిశగా మరియు పర్యావరణ స్పందనను పెంచే దిశగా పోలీసులు సైకిల్ పై గస్తీ తిరుగుతున్న విధానాన్ని ప్రజలు, అధికారులు అభినందించారు.

### ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా

## భారీ ఆరోగ్య అవగాహన ఆరోగ్య పరీక్షలు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** రాజమండ్రిలోని కిమ్స్ బొల్లినేని హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా గుండె సంబంధిత సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు.

ప్రస్తుతం జీవనశైలిలో మార్పులు, ఒత్తిడి కారణంగా రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్, కిడ్నీ సమస్యలు, ఇలాంటివి పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తుగా పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని వైద్యులు డాక్టర్ ఎన్ఎస్ రామరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 16, 17 తేదీలలో ఉభయ గోదావరి జిల్లాల్లో భారీ స్థాయిలో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రజల వద్దకే చేరి సుమారు 50 వేల మందికి పైగా ప్రజలకు బీపీ, మధుమేహ పరీక్షలు నిర్వహించడం లక్ష్యంగా ఆసుపత్రి యాజమాన్యం ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఈ నెల 31వ తేదీ లోపు ఉచితంగా కిమ్స్ హాస్పిటల్ లో వైద్యులు కలసి తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని ఆసుపత్రి ఈడీ స్వర్ణ రామ్మోహన్ చెప్పారు.

# బీసీలకు ప్రాధాన్యత ఇచ్చింది జగన్ మాత్రమే

- బీసీ సెల్ ను మరింత బలోపేతం చేయాలి
- వచ్చే ఎన్నికలలో జగన్ ను ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేయాలి
- కొందరు తమ స్వలాభం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, పక్క పార్టీకి తాకట్టుపెట్టి లబ్ధి పొందుతున్నారు..
- పార్టీలోని కొందరు నాయకులు కుమ్మక్కు రాజకీయాల వల్లే నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి
- వెన్నుపోటు పొడిచే నాయకులను ప్రోత్సహిస్తున్న ఈవీఎం ఎమ్మెల్యే
- పార్టీని మోసగిస్తే కన్న తల్లిని మోసగించినట్లే - వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నగర అధ్యక్షుడిగా పీతా రామకృష్ణ
- మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ బీసీ సెల్ నూతన కార్యవర్గానికి పిలుపు




**రాజమహేంద్రవరం (మనసులో మాట) మే 17:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగరంలో బీసీ సెల్ ను మరింత బలోపేతం చేసేందుకు బీసీ సెల్ నగర అధ్యక్షుడిగా పీతా రామకృష్ణను నియమించినట్లు మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఆదివారం మోరంపూడి సెంటర్ లోని మార్గాని ఎస్టేట్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ హాజరయ్యారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర బీసీ సెల్ కార్యవర్గ సభ్యులకు నియమాక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ నగరంలో బీసీ సెల్ ను మరింత బలోపేతం చేసేందుకు బీసీ సెల్ నగర అధ్యక్షుడిగా పీతా రామకృష్ణను నియమించినట్లు తెలిపారు. రాజమండ్రి నగరంలో 42 వార్డులలో 86 సచివాలయాలు ఉన్నాయని, సచివాలయానికి 20 మంది చొప్పున బీసీ సెల్ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తే నగరంలో సుమారు 1600 మంది బీసీ సెల్ యూత్ టీం ఏర్పడుతుందని వివరించారు. రాష్ట్రంలో రాజమండ్రి నగరానికి అధిక ప్రాధాన్యత ఉందని అన్నారు. పార్టీ ముఖ్యమని, వర్గాలు కాదని హితవు పలికారు. కొందరు చేస్తున్న వర్గ విభేదాల వల్ల పార్టీ నష్టపోతుందని వివరించారు. పార్టీని అందరూ సమన్వయంతో ముందుకు తీసుకువెళ్లి వచ్చే ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేందుకు కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు, కుమ్మక్కు రాజకీయాలు వలన పార్టీ నష్టపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు నాయకులు తమ స్వలాభం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, పక్క పార్టీకి తాకట్టు పెడుతున్నారని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెట్టి 16 సంవత్సరాల అయిందని, ఈ 16 సంవత్సరాల కాలంలో 3 ఎన్నికలు చూశామని వివరించారు. నగరంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణం టీడీపీ నాయకులతో కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కుమ్మక్కు రాజకీయాలు వల్లే పార్టీ ఓటమికి కారణాలని అన్నారు. ఈవీఎం ఎమ్మెల్యే వెన్నుపోటు పొడిచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. పార్టీకి మోసం చేస్తే కన్నతల్లికి మోసం చేసినట్లేనని అన్నారు. పార్టీకి అంకిత భావంతో పనిచేస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా నగరంలో ఎగుర వేయ వచ్చునని అన్నారు. ప్రతి పక్షంలో ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై గొంతెత్తి మాట్లాడేది తానేనని అన్నారు. అధికారంలో లేకపోయినప్పటికీ జాబ్ మేళా, మెడికల్ క్యాంపు వంటి ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిపించాలని ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలని యువకులకు పిలుపునిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అందరి జీవితాలలో వెలుగులు నింపే కార్యక్రమం జరుగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ 72 సంవత్సరాల కాలంలో ఒక బీసీ యువకుడిని పార్లమెంటుకు పంపించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం సాధించవచ్చునని సూచించారు. మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో రాజమండ్రి నగరం అభివృద్ధి చెందిందని అన్నారు. ఉభయ రాష్ట్రాల బీసీ సంఘాల జేఏసీ నాయకులు మార్గాని నాగేశ్వరరావు మాట్లాడుతూ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇచ్చింది మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. బీసీ సెల్ పార్టీకి వెన్నుముక వంటిదని అన్నారు. బీసీ సెల్ అధ్యక్షుడిగా సరైన వ్యక్తి పీతా రామకృష్ణ ను ఎంపిక చేయడం అభినందనీయమని అన్నారు. పీతా రామకృష్ణకు ఉభయ గోదావరి జిల్లాలలో బీసీ నాయకులతో సత్సంబంధాలు ఉన్నాయని వివరించారు. బీసీ సెల్ మరింత బలోపేతం చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి రామకృష్ణ కృషి చేయాలని మార్గాని భరత్ సూచించారు.

# రౌడీ షీటర్లపై నిరంతర నిఘా

- నేరస్తులు, రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో నడుచుకోవాలి
- రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన తూర్పు గోదావరి జిల్లా పోలీసులు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** రౌడీ షీటర్ల, క్రైమ్ సస్పెక్ట్ ల కదలికలపై పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. ఆదివారం తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ డీ నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు, చెడు నడత కలిగిన వ్యక్తుల కోసం కౌన్సెలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ.. నేరాలకు దూరంగా ఉండాలి, సత్ప్రవర్తనతో జీవించాలన్నారు. అసాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి, మత్తుపదార్థాల వినియోగం లేదా రవాణా చేస్తే తీవ్ర చర్యలు తీసుకుంటామన్నారు. చెడు వ్యసనాలను మాని, మంచి నడవడికను అలవర్చుకోవాలన్నారు. సమాజంలో శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. ప్రధానంగా రౌడీ షీటర్లు, క్రైమ్ సస్పెక్ట్‌ల కదలికలపై పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతున్నారని, వారి కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎటువంటి గొడవలు, నేరాలలో పాల్గొన్నా వెంటనే లీగల్ యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే భవిష్యత్తులో ఏవైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## కుక్కుటేశ్వరస్వామి సేవలో రాష్ట్ర 20 సూత్రాల ఛైర్మన్ లంకా దినకర్

**పిఠాపురం,(మనసులో మాట) మే 17:** స్థానిక కుక్కుటేశ్వరస్వామి దేవస్థానాన్ని రాష్ట్ర 20 సూత్రాల ప్రోగ్రాం ఛైర్మన్ లంకా దినకర్ ఆదివారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఈవో కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికారు. లంకా దినకర్ ఆలయంలోని దత్తాత్రేయ స్వామి, కుక్కుటేశ్వర స్వామి, రాజరాజేశ్వరి అమ్మవారు, పురుహూతికా అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. వేద పండితులు ఆయనకు ఆశీర్వచనం అందించి స్వామివారి శేష వస్త్రాలు, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. శివరామప్రసాద్, తహశీల్దార్ పి. గోపాలకృష్ణ ఆలయ ఈవోతో కలిసి లంకా దినకర్ ఆలయ అభివృద్ధి వనరులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది బొల్లం వీరభద్రరావు, కొప్పిశెట్టి దత్తాత్రేయ పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతోనే రైతులకు స్థిర ఆదాయం

### - ఉద్యాన అధికారి వై సోమ రాజశేఖర్



**పిఠాపురం, (మనసులో మాట) మే 17:** పిఠాపురం మండలంలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు రైతులు ఎంతో ఆసక్తి కనబరుస్తున్నారని ఉద్యాన అధికారి వై సోమ రాజశేఖర్ తెలిపారు. వరి కోతలు పూర్తయిన నేపథ్యంలో రానున్న రబీ సీజన్‌లో రైతులు ఆయిల్ పామ్ సాగు వైపు మళ్లితే ఆర్థికంగా ఎంతో శ్రేయస్కరంగా ఉంటుందని సూచించారు. పెరుగుతున్న సాగు వ్యయాలు, కార్మిక సమస్యల మధ్య దీర్ఘకాలిక స్థిర ఆదాయం అందించే లాభదాయకమైన పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని ఆయన వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సాగు విస్తరణకు ప్రత్యేక సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని పేర్కొన్నారు.రైతుల ప్రోత్సాహార్థం పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ సంస్థ ముందస్తు చెల్లింపులు లేకుండా నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలను సరఫరా చేస్తోందని పతంజలి క్లస్టర్ ఆఫీసర్ కామేష్ తెలిపారు. ప్రత్యేక ఫీల్డ్ సిబ్బంది ద్వారా సాగు పద్ధతులు, నీటి నిర్వహణ, ఎరువుల వినియోగంపై నిరంతర సాంకేతిక మార్గదర్శకత్వం అందిస్తున్నట్లు చెప్పారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టిన తర్వాతే తమ ఆర్థిక పరిస్థితి మెరుగుపడిందని పలువురు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు తమ పరిధిలోని సచివాలయ సిబ్బందిని లేదా కంపెనీ ఫీల్డ్ అధికారులను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు కోరారు.

# బిజెపి కి ఉమ్మడి వెంకట్రావు రాజీనామా



**ఏలేశ్వరం (మనసులో మాట) మే 17..** కాకినాడ జిల్లా బి జె పి పూర్వ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు భారతీయ జనతా పార్టీ కి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఆయనతో పాటు జిల్లా బీజేపీ ఎక్సిక్యూటివ్ మెంబర్ ఊట శ్రీను, రౌతులపూడి మండల ప్రధాన కార్యదర్శి యనుమల రాజా , ప్రత్తిపాడు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి రామకుర్తి సూర్యనారాయణ , ఏలేశ్వరం రూరల మండల బీజేపీ నాయకులు దొంతంశెట్టి చంద్రశేఖర్ ,బీజేపీ నాయకులు గూనాపు శ్రీను తో కలిసి భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో తమకు సముత స్థానం కల్పించకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా ఆయన పేర్కొన్నారు. ఈ కారణం తో భారతీయ జనతా పార్టీ కి వీరందరూ మూకుమ్మడిగా రాజీనామా చేయటం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు కి లేఖ పంపినట్లు ఆయన తెలిపారు . కాగా సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా స్వయంకృషితో ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగం చేసిన వెంకటరావు భవిష్యత్తు కార్యాచరణ త్వరలోనే తెలియజేస్తామన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ఎన్రోల్మెంట్ కార్యక్రమం



**కిర్లంపూడి (మనసులో మాట) మే 17** కిర్లంపూడి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బూరుగుపూడి లో విద్యార్థులు ఎన్రోల్మెంట్ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వవైభవం తీసుకొని రావటానికి విద్యార్థులు సంఖ్యను పెంచటానికి ప్రభుత్వ బడుల్లో విద్యాశాఖ అనేక సౌకర్యాలు కల్పిస్తుందని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం ఎన్ ఎం ఎం ఎస్ శిక్షణ, పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత అత్యధిక స్కోరు సాధించడం జరుగుతుంది. ప్రభుత్వ బడుల్లో గల ఈ సౌకర్యాలను గురించి తల్లిదండ్రులకు ఎన్రోల్మెంట్ లో క్లస్టర్ స్కూల్ హెచ్ ఎమ్ మాధవి, ఎమ్ ఈ ఒ 2చిన్నారావు, డి వై ఈ ఒ ప్రభాకర శర్మ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సి అర్ పి లు వివరించారు. ఈ ఎన్రోల్మెంట్ లో ప్రైవేట్ పాఠశాలల నుంచి కొంతమంది విద్యార్థులను చేర్చుకున్నారు.

# యధా విధిగా నేడు కాకినాడలో పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్

### - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్



**కాకినాడ (మనసులో మాట) మే 17..** మే నెల 18వ తేదీ సోమవారం కాకినాడ జిల్లాలో పీజీఆర్ఏ, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా స్థాయిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కాకినాడ కలెక్టరేట్ గ్రివెన్స్ హాలులోను, రెవెన్యూ అంశాలపై రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం వివేకానంద హాలులోను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాస్థాయి అధికారులు అందరూ విధిగా ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇంకా పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేసి సంప్రదించ వచ్చని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొంద వచ్చన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఖఎ. ఖజూ.స్త్రశీజ.ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసు కోవచ్చును. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు డివిజన్, మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తారన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని డివిజన్, మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించ వచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# రాజపూడి వేదికగా యువగళం స్ఫూర్తికి నాంది

### - ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జ్యోతుల నవీన్,ఎమ్మెల్సీ పి. రాజశేఖర్



**జగ్గంపేట (మనసులో మాట) మే 17..** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టనున్న రచ్చబండ కార్యక్రమం జగ్గంపేట మండలం రాజపూడిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం యొక్క ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ శ్రేణులను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసే దిశగా కృషి చేస్తున్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యుడు పేరాబత్తుల రాజశేఖర్ ఏర్పాట్లలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రచ్చబండ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి మార్గం సుగమం చేసేందుకు నారా లోకేష్ రానున్నారు. ప్రజలతో మమేకమయ్యే ఈ వేదిక, గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరో అడుగుగా నిలుస్తుంది అని అన్నారు. జిల్లా నాయకత్వం, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# ఆయిల్ ధర పెంచడం కేంద్రం నయవంచన

## - సిపిఎం

**కాకినాడ (మనసులో మాట) మే 17..** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి మోడీ ప్రభుత్వం దేశ ప్రజలను మోసగించి నయవంచనకు పాల్పడిందని సిపిఎం విమర్శించింది. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే మోడీ ప్రభుత్వం నిత్యావసర సరుకులైన ఆయిల్ ధరలు పెంచడం పై దేశ వ్యాప్త పిలుపు లో భాగంగా సిపిఎం కాకినాడ రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఇంద్రపాలెం అల్లూరి సెంటర్ లో ఆదివారం ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి పార్టీ జిల్లా కమిటి సభ్యుడు డి. శేషబాబ్జీ మాట్లాడుతూ ప్రజల్ని మోసగించడంలో ప్రావీణ్యం కలిగిన కేంద్ర ప్రభుత్వం మరోసారి తన దొంగదెబ్బని నిరూపించుకుందని విమర్శించారు. ఒకప్రక్క అదానీ లాంటి కార్పొరేట్ సంస్థలకు భారీగా రాయితీలు ఇస్తూ ప్రజలకు భారాలు మోపడం అన్యాయమని, దీనిని ప్రజలు ఖండించాలని కోరారు. పార్టీ మండల కమిటి సభ్యుడు టి. రాజా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం సెంటిమెంట్ రాజకీయాల్ని నడుపుతూ ప్రజల జీవితాలను దిగజార్చుతుందని విమర్శించారు. మండల నాయకులు సీహెచ్. అజయ్ కుమార్, సీహెచ్. విజయ్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడగా ఈ కార్యక్రమంలో చంద్రరావు, నాగదేవి, పద్మ, చింతపల్లి రమణ, సక్కుబాయి, నూకమ్మ, లక్ష్మి , రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

### లింగ నిర్ధారణ చేసి వెల్లడించడం

# చట్టరీత్యా నేరం



**కాకినాడ( మనసులో మాట) మే 17..** ఆడ బిడ్డల పట్ల సమాజంలో నెలకొన్న వివక్ష కారణంగా అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసి వెల్లడించడం చట్టరీత్యా నేరమని న్యాయవాది రవిశంకర్ పట్నాయక్ అన్నారు. రమణయ్యపేట లో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జనాభాలో ప్రతి వెయ్యికి మహిళల నిష్పత్తి రాష్ట్ర స్థాయిలో 943 గా ఉందన్నారు. ఆడ శిశు జననాల పట్ల లింగ వివక్షత చూపడం వలన ఆడపిల్లల జనన నిష్పత్తి తగ్గుతుందన్నారు .నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నందున ఆడపిల్లల పట్ల వివక్షత చూపరాదన్నారు. ఆడ శిశు జననాల పట్ల లింగ వివక్షతను రూపుమాపేందుకు కఠినమైన చట్టాలు కూడా అమలులో ఉన్నాయని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, పి. ధర్మచంద్ర రాజు ,రాజా పాల్గొన్నారు.

# అత్యవసర పనులకు అంచనాలు సిద్ధం చేయాలి..

## - అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే గోరంట్ల

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** రాబోయే సంవత్సర కాలంలో చేయవలసిన అత్యవసర పనులకు అంచనాలు సిద్ధం చేయాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి అధికారులకు సూచించారు. ఆదివారం ఆయన కార్యాలయంలో రూరల్ మండల అభివృద్ధి కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులతో ఎమ్మెల్యే గోరంట్ల సమీక్ష నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఆ విధంగా గ్రామాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి, తక్షణమే ప్రజా సమస్యలు తీర్చే విధంగా కార్యాచరణ ఉండాలని అధికారులకు సూచించారు. కోట్లాది రూపాయలతో రోడ్లు డ్రెయినేజీలు తదితర అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, పంచాయతీ కార్యదర్శులు ఆక్రమణలు తొలగించి ఆర్ అండ్ బీ, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులకు సహకారం అందించాలని తెలిపారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా అధికారులు పనితీరు ఉండాలని, చాలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఇంకా ఎక్కడైనా రోడ్లు, డ్రెయినేజీలు మౌలిక సదుపాయాల సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. వర్షాకాలం వచ్చే లోపు జలధార కార్యక్రమంలో భాగంగా చెరువులను శుభ్రపరిచే పనులను ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీల్ ఆర్మ్ స్ట్రాంగ్, ఆర్ అండ్ బీ డీఈ మను, డిప్యూటీ ఎంపీడీఓ అమ్మి రాజు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకోవాలి

## - అవగాహనా ర్యాలీలో వైద్యాధికారిణి సాయి హేమాంజలి

**కిర్లంపూడి (మనసులో మాట) మే 16..** డెంగ్యూ వ్యాధి పట్ల పలు జాగ్రత్తలు వహించాలని కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి,టి సాయి హేమాంజలి పిలుపునిచ్చారు. జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కిర్లంపూడిలో వైద్య సిబ్బందితో భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి హేమాంజలి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు. డెంగ్యూ వ్యాధి నివారణకు దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా వారానికి ఒకసారి ఇంట్లోని వస్తువులను శుభ్రం చేసుకోవాలన్నారు. ఇంటి ఆవరణలో మురుగునీరు లేకుండా చేసుకోవాలన్నారు. ప్రజా జాగ్రత్తలతోనే డెంగ్యూ వ్యాధి నివారణ సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్, వై కె అన్నపూర్ణ,హెచ్.వి, అనంతలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ సిహెచ్.వి.వి.ఎస్.ఎన్. మూర్తి, ఏ ఎన్ ఎం లు,ఆశా కార్యకర్తలు, ఎం.ఎల్.హెచ్.పీలు పలువురు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




### కువైట్, మస్కట్ దేశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఇద్దరు మహిళలను

# సురక్షితంగా స్వదేశానికి రప్పించిన మైగ్రేషన్ అధికారులు

**అమలాపురం( మనసులోమాట) మే17..** కువైట్ మస్కట్ దేశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ఇద్దరు మహిళలను జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ చొరవతో సురక్షితంగా మైగ్రేషన్ అధికారులు స్వదేశానికి రప్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామానికి చెందిన వి. దుర్గా భవాని, తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి రూరల్ మండలం కొలమూరు గ్రామానికి చెందిన సి. హెచ్. జయలక్ష్మి విదేశాల్లో ఎదుర్కొన్న కష్టాల నుంచి కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ సహకారంతో విముక్తి పొందారు.

వి. దుర్గా భవాని 2025 నవంబర్లో ఉపాధి కోసం మస్కట్‌కు వెళ్లి గృహ సహాయకురాలిగా పనిచేయడం ప్రారంభించారు. అక్కడ తీవ్రమైన పని ఒత్తిడి, అధిక శ్రమతో బాధపడుతూ ఏజెంట్‌ను సంప్రదించగా ఆమెను మరో ఇంటికి మార్చారు. అయితే అక్కడ పరిస్థితులు మరింత దారుణంగా మారాయి. భారమైన పనులు చేయించడం, తిండి పెట్టకపోవడం, చిత్రహింసలకు గురిచేయడం వంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దిక్కుతోచని పరిస్థితిలో తెలిసిన వారి సలహాతో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదించగా అధికారులు సంబంధిత ఏజెంట్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించి ఆమెను సురక్షితంగా భారత్‌కు రప్పించారు.

అలాగే సి. హెచ్. జయలక్ష్మి 2026 ఫిబ్రవరిలో ఉపాధి కోసం కువైట్‌కు వెళ్లారు. అక్కడ ఆమెను వంట పనుల పేరుతో తీసుకెళ్లి ఇంటి పనులన్నీ చేయించడం, పిల్లలను చూసుకోవడం వంటి కఠిన పరిస్థితుల్లో పనిచేయించారు. పనులు చేయలేకపోతే కొట్టడం, తిట్టడం వంటి వేధింపులు ఎదుర్కొన్నారు. తరువాత మరో ఇంటికి మార్చినా పరిస్థితులు మారలేదు. రాత్రి 12 గంటల వరకు పని చేయించి, ఉదయం 6 గంటలకు మళ్లీ పనిలో పెట్టడం వల్ల తిండి, నిద్ర లేక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింది. ఈ పరిస్థితిని ఆమె భర్తకు తెలియజేయగా, రాజమండ్రి కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ సమర్పించారు. వికాస సంస్థ ద్వారా ఫిర్యాదు కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌కు చేరగా వెంటనే స్పందించిన అధికారులు ఏజెంట్‌తో సమన్వయం చేసి ఆమెను కూడా సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ నోడల్ అధికారి వి. సుబ్బారావు, సమన్వయకర్త గోళ్ళ రమేష్ మాట్లాడుతూ విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొనే వలస కార్మికులకు అవసరమైన సహాయం అందించడంలో సంస్థ కట్టుబడి ఉందన్నారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే వారు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి పొందిన రిజిస్టర్డ్ ఏజెంట్ల ద్వారానే వెళ్లాలని ప్రజలకు సూచించారు. విదేశాల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్‌ను సంప్రదిస్తే ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సమన్వయంతో ఇద్దరు బాధితులు సురక్షితంగా స్వదేశానికి చేరుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కడియాల సత్తిబాబు, షేక్ బీబి సఫియా పాల్గొన్నారు.






## భక్తులతో పోటెత్తిన వాడపల్లి వెంకన్న ఆలయం

**కొత్తపేట (మనసులో మాట) మే 17..** కోనసీమ తిరుమల గా పేరుపొందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం ఆదివారం భక్తులతో పోటెత్తింది. వేకువజాము నుండి బారుల తీరినభక్తులు స్వామివారి దర్శించుకున్నారు. ఏడు శనివారలు ఏడు ప్రదక్షిణ చేసిన అనంతరం నిర్వహించె అష్టోత్తర పూజలులో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కలు తెచ్చుకున్నారు, అనంత నిత్య కళ్యాణం లో పాల్గొన్న భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఆన్లైన్లో చేసుకుని అష్టోత్తర కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు చైర్మన్ ముదునూరు వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## సాహితీ వేత్త వైఎస్ నరసింహారావు సేవలు స్ఫూర్తిదాయకం

### - అసదుల్లా అహ్మద్ నివాళి




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే17:** ఆంధ్ర కేసరి యువజన సమితి, విద్యా సంస్థల వ్యవస్థాపకుడు, చరిత్ర పరిశోధకుడు, సాహితీ వేత్త వైఎస్ నరసింహారావు 4వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక జేఎన్ రోడ్డులోని ఆంధ్ర కేసరి డిగ్రీ కళాశాల ఆవరణలో ఆ కళాశాల మాజీ చైర్మన్ అసదుల్లా అహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్ నరసింహారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. వారితో పాటు వారి తుది శ్వాస వరకు సేవలందించిన మరియమ్మ కుటుంబ సభ్యులు, ఛాంబర్ డైరెక్టర్ ఆలం తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసదుల్లా అహ్మద్ మాట్లాడుతూ వైఎస్ నరసింహారావు సాహితీ వేత్తగా, సమాజ సేవకునిగా ఆదర్శ వంతంగా జీవించారని ప్రస్తుతించారు. చరిత్ర పరిశోధన ద్వారా నరసింహారావు ఎన్నో గొప్ప విషయాలను ప్రకటించారని గుర్తు చేశారు.

నృసింహోపనిషత్ వంటి పుస్తకాలు వారిలోని పరిశోధన పటిమకు నిదర్శనంగా నిలుస్తాయని గుర్తు చేశారు. టంగుటూరి ప్రకాశం పంతులు, వీరేశలింగం వంటి మహనీయులను స్ఫూర్తిగా తీసుకుని సమాజ హితం కోసం కృషి చేశారని కొనియాడారు. నరసింహారావు తుది జీవితం ఆంధ్ర కేసరి విద్యాలయాల్లోనే గడిచిందని గుర్తు చేశారు. నరసింహారావుకు సేవలు అందించిన మరియమ్మ కుటుంబాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

# వైభవంగా గంగా భవానీ దేవత జాతర

### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** రాజమహేంద్రవరం నగరంలోని జెండా పంజా రోడ్డులో గల శ్రీ గంగా భవానీ దేవత 121వ జాతర మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవానికి రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం చేసుకుని ప్రజల సుఖ సంతోషాలు, నగరాభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. జాతర మహోత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు విద్యుత్తు దీపాలతో అలంకరించబడగా, భక్తులతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించగా, యువత సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక



ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ.. గంగా భవానీ దేవత జాతర రాజమహేంద్రవరం నగర ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ, స్థానిక నిర్వాహకులను అభినందించారు. జాతర మహోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. కాగా నగర ప్రజలు భారీగా తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# సామాన్యుడి నడ్డి విరుస్తున్న పెట్రో ధరలు

### - రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం! - వైసీపీ రాష్ట్ర కార్యదర్శి శివకుమార్

**రాజోలు మే 17, మనసులోమాట:** దేశవ్యాప్తంగా పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల కంటే ఆంధ్రప్రదేశ్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పాటి శివకుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం గ్రామంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రధాన మెట్రో నగరాలు, పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్ ధర రూ.113.03, డీజిల్ ధర రూ.100.71 ఉండటం గమనించాలని అన్నారు. ఇది తెలంగాణ, ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అదనపు వ్యాట్ కారణంగానే ఆంధ్రప్రదేశ్ ప్రజలు



దేశంలోనే అత్యధిక ధరలు చెల్లించాల్సి వస్తోందని ఆయన విమర్శించారు.

డీజిల్ ధరలు లీటరుకు రూ.100 దాటడంతో రవాణా ఖర్చులు పెరిగి, కూరగాయలు ఇతర నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడికి అందనంత ఎత్తుకు చేరుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న అదనపు పన్నులను తగ్గించి, సామాన్య ప్రజలకు ఊరట కలిగించాలన్నారు.

ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం ఆదాయ వనరుగా పెట్రో ధరలను చూడటం దుర్మార్గమని, ఇతర రాష్ట్రాల కంటే మన దగ్గర ధరలు ఎందుకు ఎక్కువ ఉన్నాయో ప్రభుత్వం సమాధానం చెప్పాలని శివకుమార్ డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం..

### - బీమా క్లెయిమ్‌లు, సీఎం రిలీఫ్ ఫండ్ అందేలా కృషి - మాజీ ఎమ్మెల్యే, కో ఆర్డినేటర్ పిల్లి

**కాకినాడ (మనసులో మాట) మే 17..** ఉపాధి హామీ పనులకు వెళ్తున్న కార్మికులను టిప్పర్ వాహనం ఢీకొన్న ఘటనలో ఐదుగురు మృతి చెందడం కాకినాడ రూరల్ ప్రాంతంలో విషాద ఛాయలు నింపింది. ఈ దుర్ఘటనపై కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి పిల్లి అనంత లక్ష్మి, టీడీపీ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు ఆధారమైన ఉపాధి హామీ కార్మికులు మృతి చెందడం హృదయ విదారకమని ఆవేదన వ్యక్తం చేశారు.

చీడిగ గ్రామానికి చెందిన వాసంశెట్టి సత్యవతి, పాలిక కృష్ణవేణి, కె.చిట్టెమ్మ, చెల్లూరి అన్నవరం, మట్టపర్తి అరుణ కుమారి ఈ ప్రమాదంలో మృతిచెందగా, నాగమణి గాయపడినట్లు తెలిపారు. రోజువారీ కూలి పనులతో కుటుంబాలను పోషించుకుంటున్న మహిళలు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ప్రస్తుతం తాము దైవ దర్శనం నిమిత్తం జమ్మూ కాశ్మీర్ పర్యటన లో ఉన్నందున వెంటనే బాధిత కుటుంబాలను పరామర్శించలేకపోతున్నామని, తిరిగి వచ్చిన వెంటనే మృతుల కుటుంబాలను కలిసి వారికి ధైర్యం చెప్పనున్నట్లు వెల్లడించారు. గాయపడిన నాగమణికి



మెరుగైన వైద్య సేవలు అందేలా అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. మృతుల కుటుంబాల్లో నలుగురికి టీడీపీ సభ్యత్వం ఉన్న నేపథ్యంలో వారికి పార్టీ సభ్యత్వ బీమా క్లెయిమ్‌లు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే బాధిత కుటుంబా లందరికీ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తక్షణ సహాయం, అవసరమైన పరిహారం అందేలా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు రహదారి భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.




## జగ్గంపేట లో అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం

**జగ్గంపేట (మనసులో మాట) మే 17..** జగ్గంపేటలో సాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కలిగించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ బూత్ కమిటీల కన్వీనర్ ఒమ్మి రఘురామ్ మాట్లాడుతూ గతంలో కంటే ప్రస్తుతం ఎయిడ్స్ పై అవగాహన పెరిగిందన్నారు. గతంలో అవగాహన లేక అనేక మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో ఎయిడ్స్ రోగులు ఉన్నారన్నారు. సాస్ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. అనంతరం 20 మంది రోగులకు న్యూట్రిషన్ ఫుడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.పద్మలత, ప్రాజెక్ట్ మేనేజర్ ఎల్.శైలజ, ఏఎస్ఐ సలీం, సాస్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ బారిన పడిన వారికి ఆదరణ కల్పించాలి




**నూజివీడు (మనసులో మాట) మే 17:** నూజివీడు పట్టణంలోని రాజీవ్ సర్కిల్ వద్ద ఆదివారం సాయంత్రం అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ స్మారక దినోత్సవం నిర్వహించారు. పలు స్వచ్ఛంద సేవా సంస్థలకు చెందిన ప్రతినిధులు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్నేహ రైడ్స్ అధినేత బసవరాజు నగేష్ రావు మాట్లాడుతూ ఎయిడ్స్ బారిన పడిన వారి పట్ల వివక్షత చూపడం తగదు అన్నారు. వారిని ఆదరించి, తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించాలన్నారు. స్నేహపూర్వకమైన ఆదరణ కొనసాగాలన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల ఎలాంటి అపోహలకు గురికావొద్దన్నారు. వాస్తవాలు గ్రహించి వారిని ప్రేమతో ఆదరించాలని సూచించారు.

## వద్దిపర్రు లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం



**కొత్తపేట మనసులో మాట మే 17..** ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ కథనం ప్రకారం మధ్యాహ్నము 3 గంటలకు వద్దీపరు గ్రామం ఉర్రింకల వీర రాఘవులు కంద తోట లో సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయసు కలిగిన గుర్తుతెలియని మగ మృతదేహం ఉన్నట్లు స్థానిక వీఆర్వో ఇచ్చిన రిపోర్టుపై ఆత్రేయపురం ఎస్ఐ రాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. సదరు మృతుని వివరాలు మృతుడు ఎత్తు సుమారు 5 అడుగుల 6 అంగుళాలు బక్క పలుచగాను ఉండి శవం పాడైపోయి ఉన్నది . మృతుని వివరాలు ఎవరికైనా తెలిసిన యెడల ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ నందు సంప్రదించాలని ఆత్రేయపురం పోలీస్ స్టేషన్ వాలూ గారు తెలిపారు.

# దోచుకోవడం... దాచుకోవడం... పంచుకోవడం

**- ఇది కూటమి నాయకుల తీరు - వైసిపి నేతల విమర్శ - నూజివీడులో మామిడి, మొక్కజొన్న రైతుల సదస్సు**



**నూజివీడు (మనసులో మాట) మే 17:** కూటమి పాలనలో దోచుకోవడం... దాచుకోవడం... పంచుకోవడం... మాత్రమే తెలుసునని రాష్ట్ర మాజీమంత్రి జోగి రమేష్ అన్నారు. నూజివీడు పట్టణం లోని కృష్ణ విలాస్ కళ్యాణమండపంలో వైసిపి ఆధ్వర్యంలో మామిడి మరియు మొక్కజొన్న రైతుల సదస్సును ఆదివారం సాయంత్రం నిర్వహించారు. జోగి రమేష్ మాట్లాడుతూ మామిడి, చిన్న రసాలు, మహానేత డాక్టర్ వైయస్సార్ తీసుకు వచ్చిన ట్రిపుల్ ఐటి అంటే ఎవరికైనా నూజివీడు గుర్తుకొస్తుంది అన్నారు. రైతుల ఆవేదన, బాధ, కష్టాలు, కన్నీళ్లు పట్టని కూటమి పాలకులు ఉన్నా లేనట్టేనన్నారు. ఒకనాడు 10 ఎకరాల మామిడి తోట ఉంటే ఒక పెద్దాయన అని... రెండు ఎకరాల మామిడి తోట ఉంటే ఒక ఆస్తిగా గర్వంగా ఫీల్ అయ్యేవారని అన్నారు. నేడు మామిడి తోటలు కనుమరుగయ్యి పామాయిల్ తోటలు వస్తున్నాయన్నారు. డాక్టర్ వైయస్సార్ హయాంలో నూజివీడుకు మామిడి పరిశోధనా కేంద్రం వచ్చిందన్నారు. కూటమి పాలనలో ధాన్యం కొనుగోలు చేసే ఆలోచన లేకపోవడంతో రైతులతో కలసి తామంతా ధర్నా చేయాల్సి వచ్చింది అన్నారు. వ్యవసాయం దండగ అని చెప్పే చంద్రబాబు... వరి పండించటం వద్దనే దుస్థితి కూటమిపాలనలో ఏర్పడిందన్నారు. మామిడి, మొక్కజొన్న, వరి, పొగాకు, మిర్చి రైతుల వెతలు తెలియని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు సింగపూర్ విహారయాత్రకు ఎలా వెళ్లారని ప్రశ్నించారు. ఎన్ఫీల్డ్ పై సీఎం చంద్రబాబు ఫోటో దిగి... ఎన్ఫీల్డ్ బుల్లెట్ ఫ్యాక్టరీ తెచ్చినట్టు చంద్రబాబు బిల్డప్ బాబాయ్ లా హంగామా సృష్టించారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి పేదలపై పెను భారం మోపి... నేడు కూటమి నాయకులు డ్రామాలు ప్లే చేస్తున్నారన్నారు. సైకిల్, ఆటో, బస్సు, బుల్లెట్, బైక్, రిక్షా లపై ఒక్కొక్కరు ఎక్కి పనికిమాలిన పోజులు ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ, మెడికల్ కళాశాలలు, పోర్టులను తెగ నమ్మేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వంలో ఏపీఎస్ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి, ఆర్టీసీకి, ఆర్టీసీ సిబ్బందికి భరోసా కల్పించినట్లు చెప్పారు. నేడు అదే ఆర్టీసీని కూటమి ప్రభుత్వం తెగ నమ్మడం కోసం కుట్రలు చేయడం దారుణం అన్నారు. రాష్ట్ర మాజీమంత్రి పేర్ని నాని మాట్లాడుతూ మొక్కజొన్నకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. మామిడిని కొనుగోలు చేసే నాధుడు లేక రైతన్నలు సతమతమవుతున్నారని అన్నారు. రైతన్నలు పడుతున్న వెతలు, సామాన్యుల కష్టాలపై స్పందించకుండా నిద్రపోతున్న ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంలను మేల్కొల్పాలని పిలుపునిచ్చారు. గతంలో వైసిపి ఆధ్వర్యంలో చేసిన ఆందోళన నేపథ్యంలో మామిడికి కిలోకు నాలుగు రూపాయలు అదనంగా ఇచ్చిన సంఘటనను గుర్తు చేశారు. మొక్కజొన్న, మామిడి రైతుల ఓట్లు స్థానిక ఎన్నికలకు టిడిపి వాళ్లకు వద్ద అని ప్రశ్నించారు. స్థానిక ఎన్నికల్లో రైతులతో ఓట్లు వేయించుకోవలసిన క్షేత్రస్థాయి టిడిపి కార్యకర్తలు, నేతలు వారి వారి నాయకులను మేల్కొల్పే పనిలో ఉండాలన్నారు. మాజీ శాసనసభ్యులు ప్రతాపకు ఉన్న సిగ్గు, కోసం ఇక్కడ కూటమి నాయకులకు లేకపోవడం విచారమన్నారు. వైసీపీ నాయకులు దూలం నాగేశ్వరరావు, నూజివీడు మాజీ శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, వైసీపీకి చెందిన ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రావులపాలెం-అమలాపురం రోడ్డుపై ప్రమాదం


**- యువకుడికి తీవ్ర గాయాలు - గాయపడిన యువకుడి వివరాలు తెలియజేయండి**



**కొత్తపేట (మనసులో మాట) మే 17..** రావులపాలెం-అమలాపురం ప్రధాన రహదారిపై ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. విక్టరీ గౌడాన్ సమీపంలో జరిగిన ఈ ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం, ఏపీ39 ఎన్ 3717 నెంబర్ గల ఖీ బైక్‌పై రావులపాలెం వైపు నుంచి అమలాపురం దిశగా వెళ్తున్న యువకుడు అకస్మాత్తుగా బైక్‌పై నియంత్రణ కోల్పోయి రోడ్డుపై పడిపోయాడు. ప్రమాద తీవ్రతకు బైక్ పూర్తిగా దెబ్బతినగా, యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. ఘటనాస్థలానికి చేరుకున్న 108 సిబ్బంది బాధితుడికి ప్రాథమిక చికిత్స అందించి, అనంతరం మెరుగైన వైద్యం కోసం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ఇప్పటివరకు గాయపడిన యువకుడి పూర్తి వివరాలు తెలియరాలేదు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే, ఏపీ39 ఎన్ 3717 నెంబర్ గల బైక్ లేదా ప్రమాదంలో గాయపడిన యువకుడి గురించి ఎవరికైనా సమాచారం ఉంటే వెంటనే కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరుతున్నారు.

# పంటలు ఎండిపోతున్నా పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు...

**- డిప్యూటీ సీఎం ఇలాకాలో లస్కర్ విధుల్లో వైఫల్యం - ఫక్రుద్దీన్ పాలెం రైతుల ఆవేదన**



**పిఠాపురం, ( మనసులో మాట )మే 17:** ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యంపై రైతుల నుండి తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పిఠాపురం మండలం ఫక్రుద్దీన్ పాలెం గ్రామంలో సాగునీరు అందక ఎకరాల కొద్దీ పంటలు ఎండిపోతున్నా ఇరిగేషన్ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని రైతులు బహిరంగంగా మండిపడుతున్నారు. ఏలేరు ప్రాజెక్టు కాలువ ద్వారా సాగునీటి పంపిణీ పర్యవేక్షణ కోసం నియమించబడిన లస్కర్ పరసా సతీష్ తన విధులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కాలువ వద్ద ఉండి నీటి సరఫరాను క్రమబద్ధీకరించాల్సిన సదరు వ్యక్తి, ఆ బాధ్యతలను విస్మరించి తాపీ మేస్త్రి పనుల్లో బిజీగా తిరుగుతున్నాడని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలువ నిర్వహణపై కనీస అవగాహన లేని వ్యక్తి వల్ల నీటి పంపిణీ గందరగోళంగా మారిందని, దీనివల్ల పంటలు ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై రైతులు రెండు నెలల క్రితమే అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఆ ఫిర్యాదులను బుట్టదాఖలు చేశారని రైతులు ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం నియోజకవర్గంలోనే రైతులకు ఈ పరిస్థితి ఉంటే మిగతా ప్రాంతాల పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, విధులను సక్రమంగా నిర్వహించే వ్యక్తిని లస్కర్‌గా నియమించి సాగునీరు అందేలా చూడాలని ఫక్రుద్దీన్ పాలెం గ్రామ రైతులు డిమాండ్ చేస్తున్నారు.



వార్డుల పునర్విభజన పై

## నోటీసుల ప్రదర్శన

**నూజివీడు (మనసులో మాట) మే 17:** నూజివీడు పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద వార్డుల పునర్విభజనకు సంబంధించి నోటీసులు ఆదివారం ప్రదర్శించారు. మున్సిపల్ కమిషనర్ కె పీరయ్య మాట్లాడుతూ మునిసిపల్ రాష్ట్ర డైరెక్టరేట్ ఆదేశానుసారం నూజివీడు పట్టణంలోని 32 వార్డులను 36 వార్డులుగా పునర్విభజన చేసేందుకు నోటీసులు ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. అభ్యంతరాలు ఉంటే ఈ నెల 24వ తేదీ లోపు తెలియచేయాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ అధికారి వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో భోజనాలు పంపిణి

- లావణ్య చరణ్ పెళ్లి సందర్భంగా




**అనపర్తి (మనసులో మాట), మే 17:** రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాయవరం లో సంజయ్ గాంధీ వృద్ధాశ్రమం లో ఉన్న వృద్ధులకు బిర్యాని భోజనాలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి తదితరులు పాలుగున్నారు.

## అలరించిన మ్యాజిక్ షో

**కాకినాడ (మనసులో మాట) మే 17..** స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే (ఆనందాదివారం ) పురస్కరించుకుని జరిగిన మ్యాజిక్ షో ప్రేక్షకులను అలరించింది. మ్యాజిక్ షో నిర్వహించిన బివిస్వీ రమణమూర్తి మాట్లాడుతూ మ్యాజిక్ అనేది ఒక ప్రదర్శన కళ అని భ్రమల ద్వారా ప్రేక్షకులకు వినోదాన్ని అందించడమని అన్నారు. సృజనాత్మకతను పెంపొందించడానికి, మౌలిక ఆలోచన విధానాన్ని ప్రేరేపించడానికి మ్యాజిక్ షో దోహదపడుతుందని అన్నారు. అనంతరం సినీ సంగీత విభావరి జరిగింది. గాయకులు వి. ప్రభాకర్ రావు, జి. శివకుమార్ ప్రభృతులు పాడిన పాటలు ప్రేక్షకులను అలరించాయి. వాకర్స్ సంఘం అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ,కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, సూర్యనారాయణ, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలపై ఉక్కుపాదం

- సీఐ జి శ్రీనివాస్ పిఠాపురంలో 'డ్రగ్స్ వద్దు బ్రో' యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం

**పిఠాపురం, (మనసులో మాట) మే 17:** కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు పిఠాపురం పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పాడ సెంటర్ మున్సిపల్ పార్క్ వద్ద "డ్రగ్స్ వద్దు బ్రో" నినాదంతో యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ పాటిల్ దేవరాజ్ మానిష్ సూచనలతో పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్, ఎస్ఐ డి లోకేష్ సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ జి శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మత్తు పదార్థాలను పూర్తిగా



నిర్మూలించడం ప్రతి పౌరుడి బాధ్యతని పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో గంజాయి అమ్మకం, వినియోగం, రవాణాపై పోలీసు శాఖ ఉక్కుపాదం మోపుతోందని, ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాల వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడమే కాకుండా కుటుంబాలు వీధిన పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో పాటు వేసవి కాలంలో జరిగే దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువత, ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మే 20న మెడికల్ షాపులు దేశావ్యాప్త బంద్

- ఆలమూరు తాలూకు కెమిస్ట్రీ&డ్రగిస్ట్ అసోసియేషన్ బంద్ పోస్టర్ ఆవిష్కరణ.....

**మండపేట (మనసులో మాట ) మే 17** ది ఆలమూరు తాలూకు కెమిస్ట్రీ&డ్రగిస్ట్ అసోసియేషన్ మండపేట ఆధ్వర్యంలో మే 20 బుధవారం నాడు మత్తు పదార్థాలు, ఆన్లైన్ మందుల విక్రయాలను వ్యతిరేకిస్తూ దేశావ్యాప్తంగా 12.40 లక్షల కెమిస్ట్రీ&డ్రగిస్టు చేస్తున్నా బంద్ లో పాల్గొంటున్నట్లు ఆదివారం విలేకరులకు తెలిపారు. ఈ బంద్ కి సంబంధించిన పోస్టర్ను ప్రెసిడెంట్ బొబ్బ రామకృష్ణ, సెక్రటరీ వెలగల శ్రీనివాస్ రెడ్డి , ట్రెజరర్ బోడ్డు ప్రసాద్ తదితర కెమిస్టులుఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ నేటి యువత ఆన్లైన్ నందు మత్తు నిచ్చే డ్రగ్స్ ను, మత్తుపదార్థాలను ఎటువంటి అంక్షలు లేకుండా వాటిని విరివిగా కొనుగోలు చేసి వినియోగిస్తున్నట్లు దీని వల్ల వారి బంగారు భవిష్యత్తును అంధకారం లో నెట్టుకుంటున్నారని, ఈ ఆన్లైన్ లో మందులు కొనుగోలు చేయడం వల్ల ఇక్కడ వారు ఉపాధి అవకాశాలు కోల్పోతున్నరని, ఎక్కడో ఉన్నవారికి ఇక్కడి సంపద పంపుతున్నామని మన ఊరు మన వర్తకులు అనే భావన ప్రతి ఒక్కరికి రావాలని అన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 817(జు), జీవో నెంబర్ 220 (జు) లను వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ బంద్ ను ప్రజలందరు గమనించి సహకరించగలరని కోరారు.

నిర్వాసితులందరికీ న్యాయం జరిగే వరకూ

# తరలి వెళ్లే ప్రసక్తే లేదు అఖిలపక్షం

- నిర్వాసితుల పక్షాన నిరసనకు పిలుపునిచ్చిన అఖిలపక్షం

**రంపచోడవరం( మనసులో మాట )మే 17..** పోలవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులుగా మారే ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే వరకూ ఈ గ్రామాలు వీడి పునరావాసాలకు తరలి వెళ్లే ప్రసక్తి లేదని అఖిలపక్ష నేతలు ప్రతిన పూనారు. ఆదివారం వేలేరుపాడులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా మాస్ లైన్, కాంగ్రెస్, పలు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ, అర్హులైన కుటుంబాలను అనర్హులుగా పేర్కొనడం కటాఫ్ తేదీతో వందల మంది యువతీ యువకులకు పరిహారం ఇవ్వకుండా దాటవేసే ధోరణి అవలంబిస్తున్న ప్రభుత్వానికి పోరాటాలతో బుద్ది చెప్పాలన్నారు. ఈనెల 20న స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలియజేశారు. 2017 సంవత్సరాని ఆధారంగా చూపుతూ నిర్వాసితులకు పరిహారం పంపిణీ చేయడం సమంజసం కాదన్నారు. సుమారు పదేళ్ళ కావస్తున్నపాత సర్వేను ఆధారం చేసుకోవడం వలన వందల మంది నిర్వాసితులకు



అన్యాయం జరుగుతుందన్నారు. ఆనాడు చేసిన సర్వేలో అనేక అవకతవకలు జరగటం వలన వందల మంది అనర్హులుగా పేర్కొన్నారని అన్నారు. ఆయా కుటుంబాలు అనేకసార్లు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ న్యాయం జరగలేదన్నారు. అవకతవకలు సరి చేయమని పదేపదే కార్యాలయం చుట్టూ, ప్రజాప్రతినిధులకు తెలియజేసిన పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. ఆ తప్పుల తడకనే చూపిస్తూ నిర్వాసితుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ఐటీడీఏ పీవో పాత్రికేయులతో మాట్లాడుతూ, అనర్హుల జాబితా ఏ ఒక్కరికి ప్యాకేజీ రాదని చెప్పటం సమంజసం కాదన్నారు. మొదటి దఫా తరలిస్తున్న గ్రామాలలో అనర్హులుగా పేర్కొన్న అర్హులందరికీ ప్యాకేజీ ఇచ్చి తరలించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రతి నిర్వాసితునికి పరిహారం అందే వరకు గ్రామాలు ఖాళీ చేయరని తేల్చి చెప్పారు. క్షేత్రస్థాయిలో నిర్వాసితుల కుటుంబాలకు పోలవరం వలన జరుగుతున్న నష్టాన్ని తెలుసుకొని న్యాయం చేయాలన్నారు. అనర్హుల జాబితాలో అర్హులను గుర్తించడంతోపాటు తరలించే నాటికి18 సంవత్సరాల నుండిన యువతీ యువకులకు ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ప్రతి నిర్వాసిత కుటుంబానికి న్యాయం కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో నిర్వాసితులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కారం దారయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పిట్టా ప్రసాద్, సన్నేపల్లి సాయిబాబు, సిపిఎం జిల్లా నాయకులు మడివి దుర్గారావు, సిపిఎం మండల కార్యదర్శి ధర్మల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరి సత్యనారాయణ" పండు" వలగాని సమ్మయ్య గౌడ్, సిపిఐ ఎంఎల్ ప్రజా పంద మాస్ లైన్ రాష్ట్ర నాయకులు ఎస్.కె గౌస్, జిల్లా నాయకులు సిరికొండ రామారావు, గద్దల ముత్యాలరావు, కరటం ముత్యాలరావు, కరటం వీరాస్వామి, బంధం అర్జున్, కొత్త వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీతోనే కార్యకర్తలు న్యాయం

### కురుమెల్ల సుధాకర్ కుమార్తెకు ఉద్యోగం. ఐదు లక్షల ఆర్థిక సాయం

**రంపచోడవరం( మనసులో మాట) మే 17..** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గం ఇంచార్జి బోరగం శ్రీనివాసులు మరియు వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ ఇటీవల అనారోగ్యంతో మరణించిన వేలేరుపాడు మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మరియు పోలవరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురిమెళ్ళ సుధాకర్ కుటుంబసభ్యులను చంద్రబాబు వద్దకు తీసుకునివెళ్ళి సుధాకర్ పార్టీకి అందించిన సేవలను వివరించి వారి కుటుంబ పరిస్థితులను తెలియజేయటం జరిగింది. పార్టీ తరుపున అన్నివిధాలుగా అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసానిస్తూ సుధాకర్ కుమార్తె అఖిల కు ఉద్యోగం మరియు కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడం జరిగింది. సుధాకర్ పార్టీకి అందించిన సేవలకు గాను గౌరవమిస్తూ సానుకూలంగా స్పందించి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలియజేసి కుటుంబానికి ఆర్థిక సహాయం మరియు కుమార్తె కు ఉద్యోగం ఇస్తానని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు మరియు తెలుగుదేశం పార్టీకి సుధాకర్ కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇసుక ట్రాక్టర్ పై నుంచి పడి యువకుడు మృతి



**రంపచోడవరం( మనసులో మాట )మే 17..** .పోలవరం జిల్లా అడ్డతీగల మండలం భీముడు పాకలు వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో బంధం గంగరాజు 20 సంవత్సరాలు అనే యువకుడు మృతి చెందాడు . భీముడు పాకలు గ్రామ సమీపమున గల బంధం వారి పాకలు కు చెందిన గంగరాజు భీముడు పాకలు వెళ్లి వస్తు దారిలో ట్రాక్టర్ ఎక్కినాడు. అతడు ప్రమాదవశాత్తు కింద పడడంతో ట్రాక్టర్ టైరు అతని తలపై నుంచి ఎక్కేయడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆర్టీఐహెచ్ లో ఎంఎస్ఎంఈ రంగ అభివృద్ధికి అవగాహన




**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) ఆధ్వర్యంలో "ఎంఎస్ఎంఈ టాక్స్ 2026" పేరుతో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) అభివృద్ధి, పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలపై అవగాహనా కార్యక్రమం స్థానిక బొమ్మూరు లోని ఆర్టీఐ హెచ్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని యువ పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ ప్రతినిధులు, ఎంఎస్ఎంఈ యూనిట్ నిర్వాహకులు కలిపి సుమారు 50 మంది పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ రవి ఈశ్వరపు మరియు జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) జనరల్ మేనేజర్ జీ వనిధర్ రామన్, పలువురు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవి ఈశ్వరపు మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ రంగం దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకలాంటిదని తెలిపారు. యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని, స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ ఆధారిత పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామిక వేత్తలకు మెంటారింగ్, టెక్నాలజీ సపోర్ట్, మార్కెట్ కనెక్టివిటీ, స్టార్టప్ మార్గదర్శకత్వం అందిస్తున్నామని చెప్పారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జీ వనిధర్ రామన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానం, ఎంఎస్ఎంఈలకు అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, బ్యాంకు రుణ సదుపాయాలు, ప్రభుత్వ పథకాలపై సమగ్రంగా వివరించారు. ముఖ్యంగా యువత పారిశ్రామిక రంగంలోకి రావడానికి జిల్లా పరిశ్రమల శాఖ పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ గ్రోత్, ఇన్నోవేషన్, టెక్నాలజీ, ఫండింగ్, మార్కెట్ యాక్సెస్, నెట్‌వర్కింగ్ అవకాశాలపై ప్రత్యేక చర్చలు నిర్వహించారు. పాల్గొన్న సభ్యులు ప్రభుత్వ పథకాలపై సందేహాలను నివృత్తి చేసుకుని, పారిశ్రామిక అవకాశాలపై అవగాహన పొందారు. చివరిగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి అవగాహనా కార్యక్రమాల ద్వారా యువతలో పారిశ్రామిక దృక్పథం పెంపొందించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ "వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్ప్రెన్యూర్" లక్ష్య సాధనకు దోహదపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్టీఐహెచ్ హెడ్ ఇంక్యుబేషన్ చంద్ర ప్రకాష్, ఆర్టీఐహెచ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 28న ఎన్టీఆర్ స్మారక అవార్డులు ప్రదానం



**తాడేపల్లిగూడెం (మనసులో మాట), మే 17 :** దివంగత నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా ఈ నెల 28 వ తేదీన బుద్దాల కన్వెన్షన్ హాలు లో 33వ జాతీయ స్థాయి నృత్య పోటీలు, సాంఘిక, పౌరాణిక నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు బీవీఆర్ కళా కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షుడు బుద్దాల వెంకట రామారావు తెలిపారు. ఆదివారం తాడేపల్లిగూడెం బుద్దాల కన్వెన్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి సారిగా ఎన్టీఆర్ పేరున ఉత్తమ కళాకారుల కు అవార్డులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. కాగా, మే 28 న ఉదయం 9.00 నుండి రాత్రి 12.00 గంటల వరకు జానపద, కూచిపూడి నృత్య పోటీల ప్రదర్శనలు, పౌరాణిక, సాంఘిక నాటకాల్లో ఏక పాత్ర ప్రదర్శనలు ఉంటాయన్నారు. ప్రముఖ నర్తకికి నాట్య రవళి బిరుదు, ఎన్టీఆర్ అవార్డు ప్రదానం చేస్తారన్నారు. ప్రదర్శనలకు వచ్చే వారికీ వసతి, అల్పాహారం భోజన సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. బీవీఆర్ సభ్యులు పసుపులేటి రామచంద్రరావు మాట్లాడుతూ ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని భుజాలపై వేసుకుని ఉదయం నుండి రాత్రి వరకూ కార్యక్రమాలను నిర్వహించ తలపెట్టడం సామాన్యమైన విషయం కాదన్నారు. ఎంతో శ్రమతో, శక్తితో కూడిన ఈ కార్యక్రమాలను నిర్వహించడం, కళా పోషణ, కళాకారులను బతికించడం, అందరికీ ఆనందం కలిగించడం కోసం తన ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా రామారావు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములై కళలను ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం బ్రోచర్ ను ఆవిష్కరించారు. బీవీ ఆర్ కళాకేంద్రం సభ్యులు పాలడుగు సతీష్, సహాయ కార్యదర్శి పి టి వెంకన్న, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎన్ వి రమణ, లింగంపల్లి గాంధీ, ఏ ఎస్ రాజు, దాసరి కాశీ విశ్వనాథం,కె కె రాజు తగరంపూడి మురళి, శరత్, సుందర కామేష్, బాబూరావు, బీవీఆర్ సభ్యులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ జగ్గంపేట పర్యటన షెడ్యూల్ విడుదల

### - ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపు



**జగ్గంపేట (మనసులో మాట) మే 17** జగ్గంపేట నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ పర్యటన ఫైనల్ షెడ్యూల్‌ను టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు , జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదివారం సాయంత్రం రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఫైనల్ షెడ్యూల్ విడుదల చేశారు.

**పర్యటన ఫైనల్ షెడ్యూల్:**

18.05.2026,

రాత్రి 9:00 గంటలకు ఢిల్లీ నుండి రాజమండ్రి మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 10:00 గంటలకు గండేపల్లి మండలం జెడ్ రాగంపేట, పరిణయ ఫంక్షన్ హాల్ పక్కన ఉన్న లేఅవుట్‌లో బస చేస్తారు.

19.05.2026

ఉదయం 9:45 గంటలకు జగ్గంపేట గుర్రంపాలెం రోడ్‌లోని రెడ్డి ఆయిల్ ఫామ్ తోటలో పామాయిల్ రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారు. అనంతరం గండేపల్లి మండలం పుష్కర ఎత్తిపోతల పథకంలో భాగమైన తాళ్లూరు లిఫ్ట్‌కు 52 కోట్లతో చేపట్టే మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ పక్కన కార్యకర్తలతో ముఖాముఖి సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 5:00 గంటల వరకు ఫోటోషూట్ కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం 5:15 నుండి 6:30 గంటల వరకు జగ్గంపేట మండలం రాజపూడి గ్రామంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమాల్లో జగ్గంపేట నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించి లోకేష్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణి బాబు, కందుల చిట్టిబాబు, కొత్త కొండబాబు, పిల్ల చంటిబాబు, బుర్రి సత్తిబాబు, బత్తుల ఎస్ బాబు, యర్రంశెట్టి బాబ్జి, పీల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవీ తో జీవిస్తున్న వారిని గౌరవిస్తూ అండగా నిలుద్దాం

**రాజమహేంద్రవరం (మనసులో మాట), మే 17:** అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొతుల స్మారకోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎన్ వసుంధర ఆదేశానుసారం ఆదివారం రాజమండ్రి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఏఆర్టీ సెంటర్ లో హెచ్ఐవీ, ఎయిడ్స్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ అలాగే బాధితులకు సంఘీభావం తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఏఆర్టీ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యూజే కిరణ్ ప్రారంభించి మాట్లాడుతూ సమాజంలో హెచ్ఐవీ పై ఉన్న కళంకాన్ని రూపుమాపడం కోసం నేడు ప్రపంచ వ్యాప్తంగా హెచ్ఐవీతో మరణించిన వారికి నివాళులు అర్పిస్తూ కొవ్వొతులు వెలిగించి ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హెచ్ఐవీ తో జీవిస్తున్న వారిని గౌరవిస్తూ అండగా నిలుద్దామని ప్లతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా ఎమ్సీ సభ్యులు, పీఎంపీ జిల్లా అధ్యక్షుడు బళ్ళా శ్రీనివాసరావు, అఖిలపక్షం కమిటీ కన్వీనర్ దేశిరెడ్డి బలరామ్ నాయుడు, ఏఆర్టీ సిబ్బంది, ఐసీటీసీ సిబ్బంది, పీపీటీసీ సిబ్బంది, డీఎస్ఆర్సీ, సిఎస్సీ 2.0, నారీసాక్ష్యం, సీఎఫ్ఐ, యూఈటీఎస్, చేంజెస్, వీహెచ్ఎస్ తదితర ఎన్జీవోలు పాల్గొన్నారు.

## బిజెపి కార్యకర్తలకు శిక్షణా తరగతులు ముఖ్యఅతిథిగా మాధవ్



గండేపల్లి (మనసులో మాట) మే 17:
గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్ర శిక్షణ అభియాన్ పేరుతో పార్టీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు 48 గంటలు ఉంటుందని ఒక్కో కార్యకర్తకు 1 గంటసేపు ఒక్కొక్క సబ్జెక్టు పట్ల కార్యకర్తలకు నాయకులకు శిక్షణ ఇచ్చి పరీక్ష పెట్టి సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశ భవిష్యత్తులో ఎదుర్కోబోతున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ రాబోయే పరిణామాల నేపథ్యంలో జాగ్రత్తలు ఈ కార్యక్రమంలో ఆదిత్య ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి,వైస్ ఛైర్మన్ ఎన్ సతీష్ రెడ్డి,బిజెపి కాకినాడ జిల్లా అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు, 20 సూత్రాల అమలు ఛైర్మన్ లంక దినకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న,ప్రశిక్షణ జిల్లా ఇన్చార్జి కర్రీ చిట్టిబాబు,స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాలకొండయ్య,ప్రశిక్షణ కన్వీనర్ దాట్ల కృష్ణ వర్మ, కంబాల శ్రీనివాస్, గట్టి సత్యనారాయణ,పెద్దిరెడ్డి రవి కిరణ్,యార్లగడ్డ రామ్ కుమార్, కుండల సాయికుమార్,చోడిశెట్టి రమేష్ బాబు,మారే బుజ్జి, విశ్వనాడపల్లి శ్రీనివాస్ రాజు, ముత్తా నవీన్, తోరాటి వెంకన్న, తోటకూర ప్రభాకర్ రావు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విభిన్న మనస్తత్వాలు కలిగిన వారు కూడా మనుషులే

### - సాటి చెప్పిన అమ్మ చెక్కిన బొమ్మ నాటిక

**అనపర్తి (మనసులో మాట), మే 16:** సమాజంలో విభిన్న మనస్తత్వాలు కలిగిన వారందరూ కూడా మనుషులేనని, వారిని గుర్తించు గౌరవించాల్సిన అవసరం ఉందని, చాటి చెప్పింది అమ్మ చెక్కిన బొమ్మ నాటిక.




మూలా రెడ్డి కళాపరిషత్ కళాపరిషత్ 37వ జాతీయస్థాయి ముగింపు సందర్భంగా, రామవరం గ్రామంలో ప్రదర్శించిన ఈనాటిక ఆహుతులను విశేషంగా ఆకట్టు కుంది. నాటికను జ్యోతిరాజ్ బీశెట్టి రచించగా, డాక్టర్ వెంకట్ గోవాడ దర్శకత్వం వహించారు. ఇందులో వెన్నెలగా కుమారి హర్షిని, శశి గా ధన్విన్, యశ్వంత్, అనసూయగా జ్యోతిరాజ్ భీశెట్టి, గోవర్ధనగా డాక్టర్ వెంకట్ గోవాడ, శేషు గా ఉదయకుమార్ సంతోష్, ఇతర పాత్రల్లో పణి నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. నాటికకు సంగీతం, గానం మువ్వ నాగరాజు , మేకప్ డాక్టర్ హారిక గోవాడ, సెట్,లైటింగ్ దివాకర్ ఫణీంద్ర,రోహిత్ సహకారం అందించారు.

# లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

**గండేపల్లి (మనసులో మాట) మే 17:** ఈనెల 18,19 తేదీల్లో పర్యటించనున్న రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పరిణయ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న కాళీ లేఔట్ లో లోకేష్ బస కోసం సూపర్ స్ట్రక్చర్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. తాళ్లూరు లిఫ్ట్ పైలాన్ పనులను,రచ్చబండ నిర్వహించే ప్రాంతాన్ని స్వయంగా ఈ ఏర్పాట్లను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా స్వయంగా పర్యవేక్షించారు.



-పర్యటన షెడ్యూల్

సోమవారం సాయంత్రం లోకేష్ జగ్గంపేట చేరుకుని పరిణయ ఫంక్షన్ హాల్ ప్రక్కన బస చేయనున్నారు. పామాయిల్ రైతులతో ముఖాముఖి కార్యక్రమం,తాళ్లూరు లిఫ్ట్ 52 కోట్లతో మరమ్మత్తుల శంకుస్థాపన, రాజపూడిలో రచ్చబండ కార్యక్రమం,పరిణయ ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో ముఖాముఖి. ఈ పర్యటన యువతకు,రైతులకు, కార్యకర్తలకు ఉపయోగపడేలా రూపొందించామని జ్యోతుల నవీన్ తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గండేపల్లి (మనసులో మాట) మే 17:** 14 ఏళ్ల తర్వాత వారంతా కలుసుకున్నారు. కష్ట సుఖాలు తెలుసుకుని ఒకరి యోగ క్షేమాలు మరొకరు తెలుసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. అలనాటి మధుర స్మృతులు జ్ఞాపకం చేసుకుంటూ విద్యాబుద్ధులు నేర్పిన గురువులు చెప్పిన పాఠాలు నీతి బోధనలు మరొక్క సారి స్మరణకు తెచ్చుకుంటూ ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గండేపల్లి మండలం మల్లేపల్లి ఉన్నత పాఠశాలలో 2012-13 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకుని వారి ప్రస్తుత ప్రవర్తనను తెలియజేసుకున్నారు.



# జెఇఇ అడ్వాన్స్ ఆన్లైన్ ఎగ్జామ్స్

**గండేపల్లి (మనసులో మాట) మే 17:**గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో జెఇఇ అడ్వాన్స్-2026 ఆన్లైన్ ఎగ్జామ్స్ ప్రశాంతంగా ముగిసినట్లు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.నిర్వహించిన పరీక్షలకు 940 గాను 934 మంది విద్యార్థులు హాజరయ్యారు. 6 మంది విద్యార్థులు హాజరు కాలేదు.ఈ ఆన్లైన్ ఎగ్జామ్స్ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆదిత్య యూనివర్సిటీ పూర్తి ఏర్పాట్లను చేసింది.బస్సు ల ద్వారా బ్యాటరీ వెహికల్స్ ద్వారా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ ఎగ్జామ్స్ కు చీఫ్ సూపరింటెండ్ గా ఆదిత్య ప్రో వైస్ ఛాన్సలర్ డా ఆదిరెడ్డి రమేష్ వ్యవహరించారు.

# ముగిసిన ఎన్ సీసీ వార్షిక శిక్షణ శిబిరం



**గండేపల్లి (మనసులో మాట) మే 17:** గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో పది రోజుల నుండి జరిగిన సిక్స్ నావల్ ఎన్ సీసీ వార్షిక శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసాయి. ఈ క్యాంపులో 12 పాఠశాలలు 6 కళాశాలల నుండి సుమారు 550 మంది ఎన్సిసి క్యాడేట్లు 30 మంది నావల్ సిబ్బంది ద్వారా శిక్షణ తీసుకున్నారు. ఈ శిక్షణలో భాగంగా సైబర్ నేరాలు,డ్రోన్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది తో ప్రకృతి విపత్తులు నుండి రక్షణ వంటి వాటిపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసారు.డ్రిల్,ఫైరింగ్,క్రమశిక్షణ,దేశ రక్షణ కోసం ప్రత్యేక శిక్షణ, డిఫెన్స్ లో చేరేందుకు ప్రోత్సహించడానికి,అవగాహన కల్పించడానికి వార్ షిప్ మరియు ఎయిర్ క్రాఫ్ట్ లను సందర్శించడం వంటి వాటిని క్యాడేట్స్ కి కల్పించి, సాయుధ దళాలు పై అవగాహన కల్పించారు.

# సాయి సందేశ్ జ్ఞాపకార్థం ఉచిత గుండె వైద్య శిబిరం



**గోకవరం (మనసులో మాట), మే 17** : మండల కేంద్రమైన గోకవరం ఎస్ వి ఆర్ కల్యాణ మండపం ప్రాంగణంలో ఆదివారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని డాక్టర్ బదిరెడ్డి రామారావు, దాసరి చినబాబు, సుంకర రమణ, ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు తదితరులు ప్రారంభించినట్లు బద్దిరెడ్డి సూర్య ప్రకాష్ రావు( చిన్న బాబు ) తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిరెడ్డి సాయి సందేశ్ జ్ఞాపకార్థం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గుండె సంబందించిన డాక్టర్ గొల్లపల్లి సాజిత కిషన్, డాక్టర్ కోసూరు వంశీకృష్ణ రాజు పర్యవేక్షణ లో వచ్చిన ప్రతి ఒక్కరికి టెస్టలు చేసి అవసరమైన మందులు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. అనంతరం డాక్టర్ సాజిత కిషన్ గొల్లపల్లి మాట్లాడుతూ బద్దిరెడ్డి సాయి సందేశ్ తన విద్యార్థి అని చిన్న వయసులోనే గుండెకు సంబందించిన సమస్యతో మృతి చెందడం జరగడంతో గ్రామంలో ప్రతి ఒక్కరికి గుండె సమస్య పై అవగాహనా కల్పించడం జరుగుతుందన్నారు. అంతే కాకుండా ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక టెస్టులు నిర్వహించి, అనంతరం ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. డాక్టర్ వంశీకృష్ణ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో గుండె సమస్య పై అవగాహనా కోసం, గ్రామంలో ముందస్తు గా గుండె జబ్బులున్నవారికి టెస్టులు చేసి సంబంధిత ముందులు ఇవ్వడం జరిగిందన్నారు. శిబిరానికి వచ్చిన వారికి ముందు సిపిఐర్ చేసే విధానాన్ని గూర్చి వివరించినట్లు తెలిపారు . ఆనంతరం ఎస్ వి ఆర్ అధినేత సుంకర వీరబాబు మాట్లాడుతూ గోకవరం గ్రామంలో ఎటువంటి వైద్య శిభిరాలు నిర్వహించిన ఉచితంగా ఎస్ వి ఆర్ ఫంక్షన్ హాల్ ని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్దిరెడ్డి వెంకట సత్యనారాయణ, బద్దిరెడ్డి నాగేశ్వరా రావు, వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొన్నారు

# ఘనంగా 43వ అంతర్జాతీయ ఎయిడ్స్ దీప స్మృత్యాంజలి

## - ఎయిడ్స్ వ్యాధితో మృతి చెందిన వారికి నివాళులర్పిస్తున్న దృశ్యం



**ఏలూరు, మే, 17(మనసులో మాట)** ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచి వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషియాలని జిల్లా లెప్రసీ ఎయిడ్స్ మరియు టీబి ఆఫీసర్ డాక్టర్ ఎన్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారినీ వారి కార్యాలయంలో 43వ అంతర్జాతీయ ఎయిడ్స్ క్యాండిల్ లైట్ మెమోరియల్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏలూరు ప్రధాన రహదారిలో క్యాండిల్స్ పట్టుకుని, మౌన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎయిడ్స్ వ్యాధితో మనోవేదన గురై మనస్థాపానికి గురైన వారికి అండగా మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ డిఎల్ఏ డివో డాక్టర్ ఎన్ లక్ష్మీనారాయణ అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుసో తెలియకో ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన వారి పట్ల సంఘీభావంతో వివక్ష లేకుండా వారిపట్ల మెలిగి మనతో కలుపుకోని, వ్యాధిని నిర్మూలించాలి తప్ప మనిషిని కాదు అనే విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం సిబ్బంది ఎయిడ్స్ రిబ్బన్ ను అందంగా అలంకరించిన సిబ్బంది రిబ్బన్ చుట్టారు క్యాండిల్ లను వేలుగించి ఎయిడ్స్ వ్యాధితో మరణించిన వారికి నివాళులర్పించారు.

# ఆపరేషన్ వజ్ర ప్రహార్ లక్ష్యంగా గ్రామాలను జల్లెడ పడుతున్న పోలీస్

## నేరనియంత్రణ శాంతి భద్రతలు మాదక ద్రవ్యాల చెలామణి పై నిఘా

## నేర రహిత జరుగుమల్లి దిశగా డి ఎస్పీ రాయపాటి సారధ్యం లో పైడిపాడును జల్లెడ పట్టిన పోలీస్ లు




**జరుగుమల్లి/ సింగరాయకొండ, మే 16, (మనసులో మాట)..** పట్టణాల లోనే కాదు గ్రామీణ ప్రాంతాల లో సైతం నేరాల నియంత్రణ కోసం జిల్లా ఎస్పీ ఆదేశాలతో చేపట్టిన వజ్ర ప్రహార్ లక్ష్యంగా ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు పర్యవేక్షణ లో పోలీస్ లు జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామాన్ని జల్లెడ పట్టారు. ఆదివారం ఒంగోలు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్ల నుండి భారీగా పోలీస్ సిబ్బంది తో ఆగ్రామం లో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్ వజ్ర ప్రహార్ లక్ష్యంగా ఇంటింటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రత్యేకంగ నేరస్తులు, బయటి వ్యక్తులు, గంజాయి, మాదక ద్రవ్యాలు,డ్రగ్స్,దొంగ వాహనాలు, జూదరులు, రాజకీయ నేరస్తుల గుర్తింపు వారి కదలికలు గురించి ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. దానికి తోడు గ్రామీణ ప్రాంతాల ప్రజలలో అవగాహన కల్పించడం ప్రధాన ధ్యేయంగా గ్రామాల లో అవగాహన కల్పించాలని పోలీస్ శాఖ రాలి నిర్వహించింది. గ్రామాలలో డ్రగ్స్, గంజాయి, అక్రమాలకు పాల్పడే వారి సమాచారం తెలిస్తే సమీపంలోని పోలీస్ స్టేషన్ కి గానీ1972 ఫోన్ నంబర్ కి గాని సమాచారం ఇవ్వాలని డి ఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ప్రజలకు పిలుపు ఇచ్చారు.ప్రాణం విలువను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని రోడ్డు పై వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని దానికి విరుద్ధంగా వ్యవహరిస్తే భారీగా చలానా చెల్లించాల్సి వస్తుందని డి ఎస్పీ హెచ్చరించారు. అలాగే మహిళలు, యువతులు, బాలికల పై జరిగే నేరాలు, లైంగిక వేధింపులు పోక్సో చట్టంపై ప్రజలకు, యువతకు అవగాహన కల్పించారు. మహిళలు యువతులు. విద్యార్థిను లను లైంగికంగా వేధించడం నేరమని, అలాంటి కేసుల్లో కఠినమైన శిక్షలు ఉంటాయని అవగాహన కల్పించారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలపై కూడా ప్రజలను అప్రమత్తం ఉండాలని,.తెలియని వ్యక్తులకు ఓ టి పి లు చెప్పకూడదని, అనుమానాస్పద లింకులు ఓపెన్ చేయవద్దని, ఆన్లైన్ మోసాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆయన హితవు చెప్పారు.

వేసవి కాలం వచ్చేసిందని దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నందున బంగారు ఆభరణాలు, నగదు మరియు విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, ప్రయాణాల సమయంలో ఇళ్ల వద్ద భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా గ్రామ ప్రజలు మరియు యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డీఎస్పీ ఆర్. ఆర్ శ్రీనివాసరావు, సింగరాయకొండ సీఐ శ్రీహరి, జరుగుమల్లి ఎస్సై భాగ్యరాజ్ , టంగుటూరు ఎస్సై నాగమల్లేశ్వర రావు గారు, ఈగల్ టీం సిబ్బంది మరియు గ్రామ ప్రజలు , యువకులు పాల్గొన్నారు.



## సెన్సస్ గణనను పరిశీలించిన అధికారులు

**రాజోలు మే 17, మనసులోమాట:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం గ్రామములో సెన్సస్ 2027 ఇండ్ల గణన చేస్తున్న విధానాన్ని సెన్సస్ జాయింట్ డైరెక్టర్ జి.వి. చంద్రకళ, జిల్లా సెన్సస్ ఇంచార్జ్ అధికారి తరుణ్ నూట్కర్, హెచ్ ఎల్ బి నెంబర్ 93 ను ఆదివారం సందర్శించారు. ఎన్యుమరేటర్ ఏ విధముగా చేస్తున్నారో పరిశీలించారు. సెన్సస్ లో ఉన్న 33 క్వశ్చన్స్ ఆ ఇంటి యజమానికి ఏ విధముగా అడుగుతున్నారని ఎన్యుమరేటర్ ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎన్యుమరేటర్ సెన్సస్ సర్వే పట్ల సంతృప్తి చెంది, కొన్ని సూచనలు అందించారు. అక్కడి ప్రజలకు సెన్సస్ వల్ల ప్రభుత్వ అభివృద్ధి పథకాలు ఆగిపోతాయని అపోహలు పెట్టుకోవద్దని వారికి చెప్పారు. సఖినేటిపల్లి మండలంలో గల 105 హెచ్.ఎల్.బి.లలో 3 హెచ్ ఎల్ బీలు పూర్తయ్యాయి. మిగిలిన 102 హెచ్ ఎల్ బీలను కూడా మే 25 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంతర్వేది పల్లిపాలెం పంచాయితీ అభివృద్ధి అధికారి యమ్. ఆర్.వి. రామారావు, మండల సెన్సస్ టెక్నికల్ అసిస్టెంట్ జి.వి. శ్రీకాంత్ పాల్గొన్నారు.

## బిజెపికి ఉమ్మిడి వెంకట్రావు రాజీనామా



**ఏలేశ్వరం (మనసులో మాట) మే 17..** కాకినాడ జిల్లా బి జె పి పూర్వ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు భారతీయ జనతా పార్టీ కి క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం ప్రకటించారు. ఆయనతో పాటు జిల్లా బీజేపీ ఎక్సిక్యూటివ్ మెంబర్ ఊట శ్రీను, రౌతులపూడి మండల ప్రధాన కార్యదర్శి యనుమల రాజా , ప్రత్తిపాడు మండల కమిటీ ప్రధాన కార్యదర్శి రామకుర్తి సూర్యనారాయణ , ఏలేశ్వరం రూరల మండల బీజేపీ నాయకులు దొంతంశెట్టి చంద్రశేఖర్ ,బీజేపీ నాయకులు గూనాపు శ్రీను తో కలిసి భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేశారు. వెంకటరావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో తమకు సముత స్థానం కల్పించకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా ఆయన పేర్కొన్నారు. ఈ కారణం తో భారతీయ జనతా పార్టీ కి వీరందరూ మూకుమ్మడిగా రాజీనామా చేయటం జరిగిందన్నారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు కి లేఖ పంపినట్లు ఆయన తెలిపారు . కాగా సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా స్వయంకృషితో ప్రజాసేవే లక్ష్యంగా రాజకీయ రంగం చేసిన వెంకటరావు భవిష్యత్తు కార్యాచరణ త్వరలోనే తెలియజేస్తామన్నారు.

## సామూహిక సహస్ర గాయత్రీ పారాయణం



**కాకినాడ (మనసులో మాట) మే 17..** కాకినాడ నగరంలో గాయత్రీ సత్సంగం ఆధ్వర్యంలో సహస్ర గాయత్రీ పారాయణం జరిగింది. 11 మంది జపతులు హాజరై జప సంఖ్య 19580 చేసి, తర్పణాలు 3429 ఇచ్చినారు. ముగ్గురు ప్రధాన అర్చకులు సహాయంతో, టౌన్ హాల్ ఎదురుగా ఉన్న శ్రీ సీతారాముల దేవస్థానం నందు సుసంపన్నం చేయుట జరిగింది. కార్యక్రమానికి సంస్థ సభ్యులు, శ్రీ సీతారాముల ఆలయ కమిటీ సభ్యులు తురగా సూర్యరావు సహాయ సహకారాలతో,దర్భా భాస్కర శర్మ ఆధ్వర్యంలో సామూహిక గాయత్రీ మంత్ర జపం కార్యక్రమం సుసంపన్నం చేసుకున్నారు.

# పిఠాపురం మున్సిపాలిటీ 36 వార్డులుగా పునర్విభజన

### - అభ్యంతరాలకు ఏడు రోజుల గడువు



**పిఠాపురం, (మనసులో మాట )మే 17:** పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా, పిఠాపురం పురపాలక సంఘం పరిధిలో వార్డుల సంఖ్యను పెంచుతూ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల నియమావళి 1994 నిబంధనల ప్రకారం, ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 31 ఆధారంగా ఈ మార్పులు చేపట్టారు. దీని ప్రకారం ఇప్పటివరకు పిఠాపురం మున్సిపాలిటీలో ఉన్న 30 వార్డుల స్థానంలో, జనాభా ప్రాతిపదికన సరిహద్దులను సవరిస్తూ మొత్తం 36 వార్డులుగా పునర్విభజన చేశారు. ఈ వార్డుల పునర్విభజన, కొత్త సరిహద్దుల వివరాలపై పిఠాపురం పట్టణ నివాసితులకు ఏవైనా సూచనలు లేదా అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చని మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు పేర్కొన్నారు. ఈ ప్రకటన విడుదలైన తేదీ నుండి 7 రోజులలోపు తమ ఆభ్యంతరాలను లిఖితపూర్వకంగా పిఠాపురం మున్సిపల్ కమిషనర్‌కు సమర్పించాలని కోరారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే సూచనలను పరిగణనలోకి తీసుకోబోరని స్పష్టం చేశారు.

# శ్రీ తలంపులమ్మ లోవ క్షేత్రంలో భక్తుల కోలాహలం..

### - రికార్డు స్థాయిలో సుమారుగా 8 లక్షల ఆదాయం





**తుని (మనసులో మాట) మే 17** కాకినాడ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం, తుని మండలం లోవలో వెలిసిన శ్రీ తలంపులమ్మ లోవ దేవస్థానం ఆదివారం భక్తుల జనసందోహంతో పోటెత్తింది. సెలవు దినం కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు లోవ క్షేత్రానికి క్యూ కట్టారు. ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిరంతరాయంగా సాగిన దర్శనాల్లో సుమారు 28,000 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో దర్శనాలు ప్రశాంతంగా సాగాయి. భక్తుల రాకతో ఆలయ ఆర్జిత సేవలు, ప్రసాదాల విక్రయాలు జోరుగా సాగాయి. సాయంత్రం 6 గంటల సమయానికి వివిధ విభాగాల ద్వారా ఆలయానికి భారీగా ఆదాయం సమకూరింది. ప్రసాదాల విక్రయం ద్వారా రూ. 2,38,630, పూజా టిక్కెట్ల ద్వారా రూ. 4,27,580, కేశఖండన టిక్కెట్ల ద్వారా రూ. 10,600 వచ్చాయి. అలాగే వాహన పూజల ద్వారా రూ. 13,050, కాటేజీల అద్దె రూపంలో రూ. 89,053, ఇతర విరాళాల ద్వారా రూ. 9,043 లభించాయి. దీనితో సాయంత్రానికి మొత్తం ఆదాయం రూ. 7,87,956 కి చేరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) శ్రీ విశ్వనాధ రాజు అధికారికంగా వెల్లడించారు. అయితే సాయంత్రం 6 గంటల సమయం దాటినప్పటికీ ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి ఇంకా తగ్గలేదు. ప్రసాదాల విక్రయాలు, ఇతర సేవల ప్రక్రియ రాత్రి వరకు కొనసాగుతుండటంతో, ఈ రోజు మొత్తం ఆదాయం సుమారు 8 లక్షల రూపాయల మార్కును దాటవచ్చని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు. లోవ తలంపులమ్మ లీలలు, భక్తుల అపారమైన విశ్వాసానికి ఈ భక్తజన ప్రవాహమే నిదర్శనంగా నిలిచింది.